www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -252 సోమవారం15 డిసెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## ఆస్ట్రేలియాలోని బాండీ బీచ్‌లో

# ఘోర ఉగ్రదాడి


ఒక ఉగ్రవాదితో సహా

**12 మంది మృతి**

**29 మందికి గాయాలు**

కాల్పుల ఘటనను తీవ్రంగా ఖండించిన ప్రధాని మోదీ





2లో.



## బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా

# నితిన్ నబీన్

నియామకాన్ని ఖరారు చేసిన బీజేపీ పార్లమెంటరీ బోర్డు

కష్టపడి పనిచేసే కార్యకర్త అని ప్రధాని ప్రశంస

ప్రస్తుతం బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న నితిన్

వెంటనే నియామకం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసిన పార్టీ



ఢిల్లీ ప్రజావినికిడి

భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో కీలక నియామకం జరిగింది. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బీహార్ మంత్రి నితిన్ నబీన్‌ను నియమిస్తూ బీజేపీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని పార్టీ ఆదివారం అధికారికంగా ప్రకటించింది. మిగతా 2లో...

## అనకాపల్లిలో బార్క్

# భారీ క్యాంపస్

భారత అణుశక్తి రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. దేశంలో అణు శాస్త్ర పరిశోధనలు, ఆధునిక రియాక్టర్ టెక్నాలజీలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) ఆంధ్రప్రదేశ్‌లో భారీ పరిశోధన, అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. అనకాపల్లి జిల్లాలో సుమారు 3,000 ఎకరాల విస్తీర్ణంలో ఈ కొత్త క్యాంపస్‌ను నిర్మించనున్నారు.

### అణు పరిశోధనలకు కీలక కేంద్రంగా ఏపీ


అనకాపల్లి జిల్లాలో బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ భారీ క్యాంపస్

దాదాపు 3,000 ఎకరాల్లో పరిశోధన-అభివృద్ధి కేంద్రం

ప్రాజెక్టు కోసం అటవీ భూముల బదలాయింపునకు సూత్రప్రాయ ఆమోదం

అధునాతన రియాక్టర్ టెక్నాలజీలను బలోపేతం చేయడమే లక్ష్యం

2లో.



## స్మార్ట్ రేషన్ కార్డుల ఉచిత పంపిణీకి

# నేడే ఆఖరి గడువు..

తర్వాత డబ్బులు చెల్లించాల్సిందే!

గడువు దాటితే కార్డుకు రూ.200 చెల్లించాల్సిందేనన్న అధికారులు

గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా కార్డుల జారీ




2లో.



2లో.

## హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం

# చూపితే కఠిన చర్యలు

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

జరిగిన రోడ్డు ప్రమాదంపై మంత్రి ఆరా

గాయపడిన ఇద్దరు విద్యార్థులకు మెరుగైన వైద్యమందించండి

జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఫోన్ లో మంత్రి ఆదేశం

బాధ్యులపై చర్యలు తీసుకోండి : మంత్రి సవిత

# మళ్ళీ హస్తానికే..!

రెండోవిడత పంచాయతీ పోరులో 2,241 మంది కాంగ్రెస్ మద్దతుదారుల గెలుపు

బీఆర్ఎస్ 1,186, బీజేపీ 268, ఇతరులు 624

పోటెత్తిన ఓటు..85.86 పోలింగ్

అత్యధికంగా భువనగిరిలో 91.72 శాతం

అత్యల్పంగా నిజామాబాద్‌లో 71.79

హైదరాబాద్ప్రజావినికిడి

రెండోవిడత పంచాయతీ ఎన్నికల్లోనూ అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. మొదటి విడతలో అత్యధిక స్థానాలు గెలుచుకుని జోష్ మీదున్న ఆపార్టీ.. రెండో విడతలోనూ మెజారిటీ సర్పంచ్ స్థానాలను దక్కించుకుంది. మిగతా 2లో...



## ఓట్ల దొంగ..

# గద్దె దిగు

ఢిల్లీలో భారీ ఎత్తున కాంగ్రెస్ 'ఓట్ చోరీ' నిరసన కార్యక్రమం



ఎన్నికల సంఘం బీజేపీతో కుమ్మక్కైందని రాహుల్ ఆరోపణ

"ఓట్ల దొంగ.. గద్దె దిగు" నినాదంతో దద్దరిల్లిన సభా ప్రాంగణం

సత్యంతోనే మోదీ ప్రభుత్వాన్ని తొలగిస్తామన్న రాహుల్ గాంధీ

రాబోయే రాష్ట్రాల ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహం

ఢిల్లీప్రజావినికిడి

ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆదివారం ఢిల్లీలోని రాంలీలా మైదానంలో 'ఓట్ల దొంగ.. గద్దె దిగు' పేరిట భారీ నిరసన సభ నిర్వహించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, సోనియా గాంధీ సహా పలువురు సీనియర్ నేతలు, వేలాది మంది కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ... కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) బీజేపీ ప్రభుత్వంతో కుమ్మక్కైందని తీవ్ర ఆరోపణలు చేశారు.

మిగతా 2లో...

# సీనియర్ అధికారుల ఆదేశాల మేరకే ట్యాపింగ్

మూడోరోజు సిట్ ముందు ప్రభాకర్‌రావు వాంగ్మూలం

హైదరాబాద్ప్రజావినికిడి

తన సీనియర్ల ఆదేశం మేరకే ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారం నడిచిందని ఎస్ఐబీ మాజీ ఐజీ ప్రభాకర్‌రావు సిట్ అధికారుల ముందు వాంగ్మూలం ఇచ్చినట్టు తెలిసింది. ఆదివారం మూడోరోజు సిట్ అధికారులు ప్రభాకర్‌రావును జూబ్లీహిల్స్‌లోని ఏసీపీ కార్యాలయంలో ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రభాకర్‌రావును తమ కస్టడీలోనే ఉంచుకొని సిట్ అధికారులుమిగతా 2లో...



# ఆర్టీసీని ప్రైవేటుకు కట్టబెట్టే ప్రయత్నం



ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటుపరం చేస్తున్నారని కవిత ఆరోపణ

హైదరాబాద్‌లో 7500 బస్సులను 3500కు తగ్గించారని విమర్శ

జనంబాట కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయి సమస్యల గుర్తింపు

అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్

హైదరాబాద్ప్రజావినికిడి

తెలంగాణలో ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీని ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. మిగతా 2లో...

# ఆస్ట్రేలియాలోని బాండీ బీచ్‌లో ఘోర ఉగ్రదాడి

**యూదుల హనుక్కా పండుగ వేడుకలే లక్ష్యంగా కాల్పులు**

**ఘటనను తీవ్రంగా ఖండించిన భారత ప్రధాని నరేంద్ర మోదీ**

**ఇది ఉగ్రవాద చర్యేనని ప్రకటించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం**




**సిడ్నీ డిసెంబర్ 14, ప్రజావినికిడి**

ఆస్ట్రేలియాలోని సిడ్నీలో గల ప్రఖ్యాత బాండీ బీచ్‌లో ఘోర ఉగ్రదాడి జరిగింది. యూదుల పండుగ అయిన 'హనుక్కా' తొలిరోజు వేడుకలు జరుపుకుంటున్న వారిపై దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఆదివారం జరిగిన ఈ ఘటనలో ఒక ఉగ్రవాదితో సహా 12 మంది మృతి చెందగా, ఇద్దరు పోలీసులతో కలిపి 29 మంది గాయపడ్డారు. ఈ దాడిని భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనను న్యూ సౌత్ వేల్స్ పోలీసులు ఉగ్రవాద చర్యగా ప్రకటించారు. దాడికి పాల్పడిన వారిలో ఒకరిని సిడ్నీకి చెందిన నవీద్ అక్రమ్‌గా గుర్తించినట్లు ఆస్ట్రేలియన్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (ఏబీసీ) న్యూస్ తెలిపింది. ప్రస్తుతం ఇద్దరు అనుమానితులు పోలీసుల అదుపులో ఉన్నారు. ఆ ప్రాంతంలో ఇంకా పోలీస్ ఆపరేషన్ కొనసాగుతోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఈ దాడిపై ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఆస్ట్రేలియాలోని బాండి బీచ్ వద్ద, యూదుల పండుగ అయిన హనుక్కా తొలిరోజు వేడుకలు జరుపుకుంటున్న వారిని లక్ష్యంగా చేసుకుని ఈరోజు జరిగిన ఘోర ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. భారత ప్రజల తరఫున, ఈ దాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ విషాద సమయంలో ఆస్ట్రేలియా ప్రజలకు మేం అండగా ఉంటాం. ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించని భారతదేశం, అన్ని రూపాల్లోని ఉగ్రవాదంపై జరిగే పోరాటానికి సంపూర్ణంగా మద్దతు ఇస్తుంది" అని ట్వీట్ చేశారు.

ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ దీనిని విధ్వంసకర ఉగ్రవాద చర్యగా అభివర్ణించారు. ఇది జాతి విద్వేషంతో యూదు సమాజంపై చేసిన దాడి అని, ప్రతి ఆస్ట్రేలియన్‌పై జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు. దేశంలో ఇలాంటి ద్వేషానికి, హింసకు తావులేదని, బాధ్యులైన వారిని కఠినంగా శిక్షిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# మళ్ళీ హస్థానికే..!

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం జరిగిన పోలింగ్‌లో 3,911 సర్పంచ్ స్థానాలకు 12,782 మంది, 29,917 వార్డు స్థానాలకు 71,071 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. తుది వార్తలు అందే సమయానికి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు 2,241 స్థానాల్లో గెలుపొందారు. బీఆర్ఎస్ మద్దతిచ్చిన అభ్యర్థులు 1,186 స్థానాల్లో గెలిచారు. బీజేపీ 268 చోట్ల, ఇతరులు 624 స్థానాల్లో విజయం సాధించారు. నిజామాబాద్, నల్లగొండ, ఖమ్మం, కామారెడ్డి, జగిత్యాల, సంగారెడ్డి, మహబూబాబాద్ జిల్లాల్లో కాంగ్రెస్ సత్తా చాటింది. ఆ పార్టీ బలపర్చిన అభ్యర్థులు గణనీయ సంఖ్యలో గెలుపొందారు. సిద్దిపేట, కుమరంభీం ఆసిఫాబాద్, కరీంనగర్ జిల్లాల్లో బీఆర్ఎస్ ఆధిక్యాన్ని కనబర్చింది.

మెదక్, రంగారెడ్డి, వరంగల్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో ఆ పార్టీ మద్దతు దారులు గట్టి పోటీ ఇచ్చారు. నిర్మల్ జిల్లాలో అనూహ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను వెనక్కి నెట్టి బీజేపీ మద్దతుదారులు మెజార్టీ స్థానాలను దక్కించుకున్నారు. అదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్‌కు బీజేపీ గట్టి పోటీ ఇచ్చింది. జగిత్యాల, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో ఆ పార్టీ అభ్యర్థులు రెండంకెల మార్కును దాటారు. మొదటి రెండు విడతల్లో కాంగ్రెస్ అభ్యర్థు లు మెజార్టీ స్థానాలను దక్కించుకోగా, బీఆర్ఎస్ రెండవ స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ పార్టీ గెలిచిన 80 శాతానికి పైగా స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు రెండవ స్థానంలో నిలిచారు. ఆ తర్వాతి స్థానాలను ఇండిపెండెంట్లు 15 శాతం, బీజేపీ 5 శాతంగా నిలిచారు. మొత్తంగా కాంగ్రెస్ పార్టీ 50 శాతం వరకు స్థానాలు దక్కించుకోగా, బీఆర్ఎస్ 25 శాతం, ఇతరులు 25 శాతం స్థానాల్లో పాగా వేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటం, మరో మూడేండ్లు గడువున్న నేపథ్యంలో ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపినట్టు తెలుస్తోంది. చివరి విడతలోనూ మొదటి, రెండో విడత ఫలితాలే పునరావృతం అవుతాయని భావిస్తున్నారు.

**రెండో విడతలో పెరిగిన పోలింగ్**

రెండోదశ పంచాయతీ ఎన్నికల్లో పోలింగ్ శాతం స్వల్పంగా పెరిగింది. మొదటి విడతలో 84.28 శాతం నమోదు కాగా, ఈ సారి 1.58 శాతం పెరిగి 85.86 శాతంగా నమోదైంది. ఈ మేరకు తెలంగాణ ఎన్నికల సంఘం రెండో దశ పోలింగ్ వివరాలను వెల్లడించింది. రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడతలో 193 మండలాల్లోని 3,911 పంచాయతీలు, 71,071 వార్డు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 91.72 శాతం, ఆ తర్వాత ఖమ్మం జిల్లాలో 91.21, సూర్యపేటలో 89.56, మెదక్‌లో 88.80 శాతం పోలింగ్ నమోదైనట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. అత్యల్పంగా నిజామాబాద్ జిల్లాలో 76.71 శాతం, ఆ తర్వాత జగిత్యాలలో 76.34, భద్రాది కొత్తగూడెంలో 82.65, నిర్మల్‌లో 82.67 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం ఏడు గంటల నుంచి 9 గంటల వరకు కొంత మందకొడిగా సాగింది. మొదటి రెండు గంటల్లో 22.54 పోలింగ్ నమోదు కాగా, అ తర్వాత 9 నుంచి 11 గంటల వరకు 56.71 శాతం ఓటింగ్ నమోదైంది. 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు చివరి వరకు మొత్తం 85.86 శాతానికి చేరుకుంది. ఏకగ్రీవం, నామినేషన్ దాఖలు కాని గ్రామాలను మినహాయిస్తే మొత్తం 54,40,339 మంది ఓటర్లకు గాను 46,70,972 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 22,77,902 మంది పురుషులు (85.71 శాతం), 23,93,010 మంది మహిళలు (86 శాతం), 60 మంది ఇతరులు (41.96 శాతం) ఓటింగ్‌లో పాల్గొన్నారని ఎన్నికల సంఘం తెలిపింది.

# సీనియర్ అధికారుల ఆదేశాల మేరకే ట్యాపింగ్

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నిస్తున్న విషయం విదితమే. ఏడు రోజుల పాటు కస్టడీకి సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలో సాగిన ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారాన్ని నిగ్గు తేల్చడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్న సిట్ అధికారులు.. ఎస్ఐబీ మాజీ చీఫ్ నుంచి నిజాలను రాబట్టడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే తాము ప్రశ్నించిన నలుగురు పోలీసు అధికారుల నుంచి రాబట్టిన సమాచారంతో పాటు తమ ఫోన్లు ట్యాపింగ్ చేశారని తెలిపిన అనేక మంది బాధితుల నుంచి సేకరించిన సమాచారాన్ని కూడా సిట్ అధికారులు క్రోడీకరించుకొని ప్రశ్నలను రూపొందించుకున్నారు. ఈ నేపథ్యంలో ఫోన్‌ట్యాపింగ్ చేసే సమయంలో తాము ఎవరెవరి ఫోన్లను తప్పనిసరిగా ట్యాపింగ్ చేయాల్సి ఉందో సీనియర్ అధికారులతో కూడిన స్క్రీనింగ్ కమిటీకి పంపించాల్సి ఉంటుంది.

వారిచ్చిన గ్రీన్ సిగల్ మేరకే ట్యాపింగ్ వ్యవహారాన్ని ఎస్ఐబీ అధికారులు ముందుకు నడిపించడం జరుగుతుంది. అయితే బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో నడిచిన ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారమంతా రాజకీయ ప్రేరేపణతోనే జరిగిందనీ, అప్పటి ప్రభుత్వంలో ఉన్న కీలక నేతల ఆదేశాల మేరకే ప్రభాకర్‌రావు ఫోన్‌ట్యాపింగ్‌లను సాగించారని సిట్ ఇప్పటి వరకు సేకరించిన సమాచారాన్ని బట్టి అనుమానిస్తోంది. ఈ నేపథ్యంలో మూడో రోజు ప్రశ్నలలో ఈ ఫోన్‌ట్యాపింగ్‌ను సాగించడానికి వెనుక ఎవరి హస్తమున్నదనేది తేల్చడానికి సిట్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఆ సమయంలో ఉన్న తన సీనియర్ అధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్‌లు చేశామనీ, అది కూడా చట్ట వ్యతిరేకుల పైనే ఎక్కువగా దృష్టిని సారించామని ప్రభాకర్‌రావు సమాధానాలిచ్చినట్టు సమాచారం. ఈ సందర్భంగా కొందరు రాజకీయ ప్రముఖుల ఫోన్లను ఎందుకు ట్యాపింగ్ చేశారనే విషయంలో మాజీ ఐజీ నుంచి నేరుగా సమాధానాలు రాలేదని తెలిసింది. మరికొన్ని ప్రశ్నలకు పొంతన లేని సమాధానాలు కూడా ఆయన ఇచ్చినట్టు సమాచారం. కాగా సుప్రీంకోర్టు ఆదేశాలనుసారం ప్రభాకర్‌రావుకు ఆయన నివాసం నుంచే భోజనంతో పాటు ఆయనకు అవసరమైన ట్యాబ్లెట్లు తెప్పించి ఆయనకు ఇస్తున్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుకు నేడే ఆఖరి గడువు..

**అమరావతి డిసెంబర్ 14, ప్రజావినికిడి**




ఏపీలోని రేషన్‌కార్డుదారులకు అధికారులు కీలక సూచన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా పంపిణీ చేస్తున్న క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను ఉచితంగా పొందేందుకు నేడే చివరి అవకాశమని స్పష్టం చేశారు. ఈ గడువులోగా కార్డులు తీసుకోకపోతే, ఆ తర్వాత రుసుము చెల్లించి పొందాల్సి ఉంటుందని తెలిపారు. గడువుకు ఇంకొక్క రోజే మిగిలి ఉండటంతో ఇంకా కార్డులు తీసుకోని లబ్ధిదారులు వెంటనే తమ సచివాలయాలను సంప్రదించాలని తెలిపారు. పశ్చిమ గోదావరి జిల్లా అధికారులు దీనిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. గడువు ముగిసిన తర్వాత కార్డు పొందాలంటే రూ.200 చెల్లించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. జిల్లాలో మొత్తం 6,14,000 రేషన్ కార్డులు ఉండగా, ఇప్పటికే 95.5 శాతం అంటే 5,87,000 కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. రాష్ట్రంలోనే తొలివిడత పంపిణీలో పశ్చిమ గోదావరి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా పౌరసరఫరాల శాఖ వెల్లడించింది. ఇంకా 27,000 కార్డులు పంపిణీ చేయాల్సి ఉందని అధికారులు తెలిపారు. కొంతమంది లబ్ధిదారులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం వల్ల సిబ్బంది ఇంటింటికీ తిరిగినా వంద శాతం పంపిణీ పూర్తి కాలేకపోతోందని చెబుతున్నారు. గడువులోగా తీసుకోని కార్డులను కమిషనరేట్‌కు తిప్పి పంపుతామని స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే.. కొత్తగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుని, డిసెంబర్ నుంచి సరుకులు తీసుకుంటున్న లబ్ధిదారులకు ఇంకా స్మార్ట్ కార్డులు అందలేదు. ఉచిత పంపిణీ గడువు రేపటితో ముగియనుండటంతో తమ పరిస్థితి ఏంటని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్టీసీని ప్రైవేటుకు కట్టబెట్టే ప్రయత్నం : కవిత

(మొదటి పేజీ తరువాయి)

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన తర్వాత హైదరాబాద్‌లో బస్సుల సంఖ్యను 7500 నుంచి 3500కు తగ్గించారని కవిత ఆరోపించారు. కోటి మందికి పైగా జనాభా ఉన్న నగరంలో బస్సులు తగ్గించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన ప్రజా రవాణా వ్యవస్థ లేకుండా హైదరాబాద్‌ను విశ్వనగరంగా ఎలా అభివృద్ధి చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అక్టోబర్ 25 నుంచి 'జనంబాట' పేరుతో తాను క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు కవిత వెల్లడించారు. పంచాయతీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ పర్యటనలో అనేక సమస్యలు తన దృష్టికి వచ్చాయని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో వీధికుక్కల బెడద ఎక్కువైందని, పారిశుద్ధ్య కార్మికుల కొరతతో చెత్త పేరుకుపోతోందని కవిత అన్నారు. సీతాఫల్‌మండి ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులతో పాటు, అంబర్‌పేట-ముషీరాబాద్ బ్రిడ్జి పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. నగర ప్రజలకు కొండపోచమ్మ సాగర్ నుంచి తాగునీరు అందించాలని, పట్టణ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఆమె కోరారు.

# బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీ పార్లమెంటరీ బోర్డు ఈ నియామకానికి ఆమోదం తెలిపిందని ఆయన పేర్కొన్నారు. "బీజేపీ పార్లమెంటరీ బోర్డు, బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న నితిన్ నబీన్‌ను పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించింది" అని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ప్రస్తుతం నితిన్ నబీన్ బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇప్పుడు ఆయనకు జాతీయ స్థాయిలో పార్టీ బాధ్యతలు అప్పగించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో ఈ నియామకం ముఖ్యమైనదిగా భావిస్తున్నారు. ఇప్పటివరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా కేంద్రమంత్రి జేపీ నడ్డా కొనసాగిన సంగతి తెలిసిందే. బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బీహార్ మంత్రి నితిన్ నబిన్ నియమితులయ్యారు. ఈ నియామకంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. నితిన్ నబిన్‌ను కష్టపడి పనిచేసే కార్యకర్తగా, యువ నాయకుడిగా మోదీ అభివర్ణించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, "నితిన్ నబిన్ జీ కష్టపడి పనిచేసే కార్యకర్తగా తనను తాను నిరూపించుకున్నారు. ఆయనకు సంస్థాగతంగా అపారమైన అనుభవం ఉంది. బీహార్‌లో పలుమార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఆయన రికార్డు ఆకట్టుకుంటుంది. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి ఆయన ఎంతో శ్రద్ధగా పనిచేశారు" అని కొనియాడారు. "నితిన్ నబిన్ వినయపూర్వక స్వభావం, క్షేత్రస్థాయిలో పనిచేసే శైలి అందరికీ తెలిసిందే. రానున్న కాలంలో ఆయన శక్తి, అంకితభావం మన పార్టీని మరింత బలోపేతం చేస్తాయని నేను విశ్వసిస్తున్నాను. బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టినందుకు ఆయనకు నా శుభాకాంక్షలు" అని ప్రధాని తన సందేశంలో పేర్కొన్నారు.

# హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చూపితే కఠిన చర్యలు

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



**విజయవాడ (అమరావతి), డిసెంబర్ 14, ప్రజావినికిడి**

శ్రీ సత్యసాయి జిల్లా ఓడీ చెరువు మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఇద్దరు ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వైద్యమందించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ తో మంత్రి ఫోన్ మాట్లాడుతూ హాస్టల్ లో ఉండాల్సిన విద్యార్థులు రోడ్డుకు పైగా రావడానికి కారణాలు తెలుసుకుని బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన ఆదివారం విడుదల చేశారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజ వర్గం ఓడీ చెరువు మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ లో లక్ష్మీనరసింహ తొమ్మిదో తరగతి, భార్గవ్ ఎనిమిదో తరగతి చదువుతున్నారు. హాస్టల్ సమీపంలోని బైపాస్ రోడ్డులో ఉన్న అయ్యప్ప స్వాములు ఏర్పాటు చేసుకున్న మండపానికి ప్రసాదం కోసం వంట పాత్రలతో వెళ్లారు. అదే సమయంలో ఎదురుగా వస్తున్న కారు ఇద్దరు విద్యార్థులను బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో లక్ష్మీ నరసింహ తలకు బలమైన గాయం కావడంతో అనంతపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. మరో విద్యార్థి భార్గవ్ ను కదిరి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందజేస్తున్నారు. ప్రమాద ఘటనపై జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ తో ఫోన్ లో మాట్లాడి విద్యార్థులకు మెరుగైన వైద్యమందించాలన్నారు. వంట పాత్రలిచ్చి ప్రసాదం ఎవరు తీసుకు రమ్మనారో తెలుసుకుని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టల్ లో ఉండాల్సిన విద్యార్థులు రోడ్డుపైకి ఎందుకొచ్చారని డీఎస్సీడబ్ల్యూవో రెడ్డి బాలాజీని మంత్రి ఫోన్ లో ప్రశ్నించారు. తక్షణమే గాయడిన విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారమందించాలని, ప్రమాదానికి కారణమైన వాహనాన్ని సీజ్ చేసి, డ్రైవర్ కేసు నమోదు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, సంబంధిత హాస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత స్పష్టం చేశారు

# అనకాపల్లిలో బార్క్ భారీ క్యాంపస్

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే 1,200 హెక్టార్లకు పైగా రెవెన్యూ భూమిని సేకరించారు. దీనికి అదనంగా అవసరమైన 148.15 హెక్టార్ల అటవీ భూమిని బదలాయించేందుకు బార్క్ చేసిన ప్రతిపాదనకు కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ పరిధిలోని నిపుణుల కమిటీ ఇటీవల సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. ప్రాజెక్టు ప్రణాళికలో ఈ అటవీ భూమి అత్యంత కీలకం కావడంతో, ఈ అనుమతితో పనులకు తొలి అడ్డంకి తొలగిపోయింది. దేశీయంగా అణు ఆవిష్కరణలు, స్వచ్ఛ ఇంధన వనరులపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. అణు పరిశోధనలు, రియాక్టర్ల అభివృద్ధి, నూతన ఇంధన సాంకేతికతలలో బార్క్ విస్తరిస్తున్న పాత్రకు ఈ కొత్త క్యాంపస్ ఊతమిస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే భారత్ స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ల (%బీవీ=ం%) డిజైన్, అభివృద్ధి పనులను బార్క్ ప్రారంభించిందని కేంద్రం ఈ మధ్యే పార్లమెంటుకు తెలియజేసింది. మరోవైపు, రష్యాకు చెందిన రోసటామ్‌తో కలిసి చిన్న, పెద్ద అణు విద్యుత్ ప్రాజెక్టులపై సహకారం కోసం భారత అణుశక్తి విభాగం చర్చలు జరుపుతోంది.

# ఓట్ల దొంగ..గద్దె దిగు

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి.. బీజేపీ కోసం పనిచేస్తున్నారని రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. "సత్యానికి, అసత్యానికి మధ్య జరుగుతున్న ఈ పోరాటంలో ఎన్నికల సంఘం బీజేపీ వైపు నిలబడింది. బీజేపీ ఎన్నికల సమయంలో రూ.10,000 పంపిణీ చేసినా ఈసీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు" అని ఆయన విమర్శించారు. తాము సత్యం వైపు నిలబడి నరేంద్ర మోదీ-ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని ధీమా వ్యక్తం చేశారు.

"అధికారం ఉన్నవారినే ప్రపంచం గౌరవిస్తుందని, సత్యానికి విలువ లేదని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ భావన. కానీ మా సిద్ధాంతం ప్రకారం సత్యమే అత్యంత ముఖ్యమైనది. ఆ సత్యంతోనే మేము మోదీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాన్ని దేశం నుంచి తొలగిస్తాం" అని రాహుల్ ప్రతిజ్ఞ చేశారు.

బీహార్‌లో జరిగిన 'ఓటర్ అధికార్ యాత్ర'తో ప్రారంభమైన 'ఓట్ల చోరీ' ప్రచారాన్ని దేశవ్యాప్తంగా ఉద్ధృతం చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. గతంలో కర్ణాటక, మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలలో ఓట్ల జాబితాలో అవకతవకలు జరిగాయని రాహుల్ ఆరోపించగా, ఈసీ వాటిని నిరాధారమైనవని కొట్టిపారేసింది. 2026లో అసోం, కేరళ, పశ్చిమ బెంగాల్, తమిళనాడులో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, ఈ అంశాన్ని సజీవంగా ఉంచాలని కాంగ్రెస్ భావిస్తోంది.

# నారా బ్రహ్మణికి ప్రతిష్ఠాత్మక అవార్డు..

**భర్తగా గర్విస్తున్నానంటూ మంత్రి లోకేశ్ ప్రశంసలు**

**అమరావతి డిసెంబర్ 14, ప్రజావినికిడి**




ఏపీ మంత్రి నారా లోకేశ్ అర్ధాంగి, హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రహ్మణి అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. ప్రముఖ వ్యాపార మ్యాగజైన్ 'బిజినెస్ టుడే' ఏటా ప్రకటించే 'మోస్ట్ పవర్‌ఫుల్ ఉమెన్ ఇన్ బిజినెస్' పురస్కారం ఆమెను వరించింది. వ్యాపార రంగంలో మహిళల నాయకత్వ పటిమను, సంస్థల అభివృద్ధిలో వారి పాత్రను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేస్తారు. హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ విస్తరణ, బ్రాండ్ విలువను పెంచడం, రైతులతో అనుసంధానం కావడం వంటి అంశాల్లో బ్రహ్మణి తనదైన ముద్ర వేశారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటూ, ఆధునిక సాంకేతికతను జోడిస్తూ సంస్థ పురోగతిలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ కృషికి గుర్తింపుగానే ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు దక్కింది. ఈ విజయంపై మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా తన భార్యను అభినందిస్తూ పోస్ట్ పెట్టారు. "భర్తగా గర్విస్తున్నాను. మాటల కన్నా పనితోనే సమాధానం చెప్పడం, నిశ్శబ్దంగా సంస్థలను నిర్మించడం బ్రాహ్మణి నాయకత్వ పటిమకు నిదర్శనం" అని ఆయన ప్రశంసించారు. కుటుంబ, వ్యాపార బాధ్యతలను సమర్థంగా సమన్వయం చేస్తూ నారా బ్రహ్మణి ఎందరో మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ పురస్కారం ఆమె వ్యక్తిగత విజయమే కాకుండా, హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ ప్రతిష్ఠను మరింత ఇనుమడింపజేసింది.

### శ్రీనాథ్ యాదవ్ జన్మదిన సందర్భంగా

# అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు





**ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 14:** శ్రీనాథ్ యాదవ్ జన్మదిన సందర్భంగా అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని అమ్మపల్లి ఆలయంలో శ్రీనాథ్ యాదవ్ అయ్యప్ప స్వాములకు అయ్యప్ప సన్నిధాన భవనంలో భిక్ష ఏర్పాటు చేసి స్వయంగా భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా

తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి పాల్గొని ఆదిత్యం స్వీకరించి శ్రీనాథ్ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతనంగా అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన (శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు) నర్కుడ గ్రామపంచాయతీ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ ను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్,ప్రవీణ్ యాదవ్,నీరటి కృష్ణ,గడ్డం మల్లేష్ యాదవ్,సి హెచ్ రాజు యాదవ్,వార్డు సభ్యులు నవీన్,వార్డు సభ్యులు హెచ్ శేఖర్ యాదవ్,రక్షిత్ గౌడ్, సాయి,డీజే మహేష్, వార్డు సభ్యులు చంద్రకాంత్ యాదవ్, వినోద్,నవీన్,శివ, సాయి నిఖిల్ అమ్మపల్లి సన్నిధానం స్వాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### అమెరికాలో మోహమ్మద్ ముదస్సిర్ గోరికి మాస్టర్ డిగ్రీ..

- ఆనందం వ్యక్తం చేసిన షాద్ నగర్ అంజద్ గోరి..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** షాద్ నగర్ సీనియర్ నాయకులు అంజద్ గోరి కుమారుడు మోహమ్మద్ ముదస్సిర్ గోరి విదేశీ పైచదువుల్లో ప్రావీణ్యం సాధించారు. అమెరికాలోని ట్రైన్ యూనివర్సిటీ, ఆంగోలా, ఇండియానా, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా నుండి ఇంజనీరింగ్ మేనేజ్‌మెంట్ లో మాస్టర్ ఆఫ్ సైన్స్ పూర్తి చేశాడు.ఇది అతని విద్యా సామర్థ్యాన్ని అదే విధంగా కట్టుదిట్టమైన కృషిని ప్రతిబింబిస్తుంది.ఈ సందర్భంగా, గర్వించదగిన తండ్రి మోహమ్మద్ అంజద్ గోరి భారతదేశం నుండి ఆంగోలాకు వచ్చి తన కుమారుడిని ప్రత్యేకంగా అభినందించారు.ఇది వారి కుటుంబంలో ప్రేమ,గర్వం, ఆనందాన్ని వ్యక్తం చేసింది.పిల్లలు చదువులో ప్రయోజకులు అయినప్పుడే తల్లిదండ్రులకు ఎంతో సంతృప్తి లభిస్తుందని అన్నిటికన్నా ఈ సంతృప్తి ఎక్కువగా ఉంటుందని అంజద్ గోరి తెలిపారు.తన కుమారుడి విదేశీ చదువు పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## ఒక్క చాన్స్ ఇవ్వండి అభివృద్ధి చేసి సూపిస్తా

### బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి పూనెం లోమూర్తి



**ప్రజావినికిడి,(వాజేడు):డిసెంబర్ 14,** మండలంలో చెరుకూరు గ్రామ పంచాయతీ లో త్రీముఖ పోటీ ఉన్నపటికీ ఎవరి ప్రసారంలో వారు బిజీగా ఉంటున్నారు. ప్రసారంలో భాగంగా ఆదివారం మద్యాహ్నం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చెరుకూరు సెంటర్ లో ఇంటింటికి తిరుగుతూ ప్రసారం చేస్తూ కనిపిచారు, వారు మాట్లాడుతు చెరుకూరు గ్రామ పంచాయతీ ప్రజలను కోరుతున్నాను ఈ ఒక్కసారి నన్ను గెలిపించండి పంచాయతీని అభివృద్ధి చేసి చూపిస్తా అని అన్నారు.వీరి వెంట మాజీ ఎంపిపి గొంది స్వరూప బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దౌపాటి అశ్విని రవి గెలుపునకు సమిష్టి కృషి

### :ధర్మాపురం కాంగ్రెస్ నాయకులు



**ప్రజావినికిడి, (హైదరాబాద్):** హైదరాబాదులో నివాసం ఉంటున్న జనగామ జిల్లా, దేవరుప్పుల మండల, ధర్మపురం గ్రామనికి చెందిన ప్రజలు సమిష్టిగా కలిసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి దౌపాటి అశ్విని రవి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఆదివారం హైదరాబాదులో ఏర్పాటు చేసిన సమావేశంలో దౌపాటి అశ్విని రవి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేస్తామని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి దౌపాటి అశ్విని రవి,తాజా మాజీ సర్పంచ్ బజ్జురి అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బింగి యాకయ్య, కన్నెబోయిన రవి, బొబ్బల నరేష్, వంగాల అనిల్, ఏసమల్ల శీను,పిట్టల అంజయ్య,నర యాదయ్య,బొంత యాదయ్య,వల్లాల సంపత్,బజ్జూరి రవి, చిత్తలూరి యాకయ్య, మోత్కుపల్లి రాములు, బజ్జురి రాజు, ఖమ్మంపాటి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్బీఐ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయ్‌కు బ్యాక్ వేజస్ ఇవ్వాలి





**ప్రజావినికిడి,(హిమాయత్ నగర్):** ఎస్బీఐ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయ్‌కు బ్యాక్ వేజస్ ఇవ్వాలని ఆల్ ఇండియా ఎస్బీఐ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మంచాల రాజయ్య కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.1987లో మేనేజ్‌మెంట్, యూనియన్ కలిసి ఒప్పందం ప్రకారం ఎస్బీఐ బ్యాంకు ఉద్యోగంలో చేర్చుకున్నారు. తరువాత 31మార్చిలో 1997లో ఎలాంటి ఇంటిమేషన్ లేకుండా ఉద్యోగస్తులను తొలగించారు.కానీ చట్టం ప్రకారం రెండు నెలల ముందుగా నోటీసుల ఇవ్వాలి. చెప్పకుండా తొలగించడం ఎంత వరకు సమంజమని ప్రశ్నించారు.ఇప్పటి వరకు రిటైర్డ్ అయిన వయసు వచ్చింది.కానీ ఇప్పటి వరుకు ఎలాంటి స్పందన లేదు.కోర్టులోకి వెళ్లిన కూడా తీర్పులు మా వైపే ఉన్నాయన్నారు. ఎస్టీఐ మేనేజ్మెంట్ తక్షణమే చర్యలు చేపట్టి తమకు న్యాయం చేయాలని ఎస్బీఐ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మంచాల రాజయ్య కోరారు.ఈ కార్యక్రమంలో ఎం.లివి,సాయి,కవి, కరుణాకర్, నారాయణ,దస్తయ్య, లింగం తదితరులు పాల్గొన్నారు.

## వాస్తవాలను ప్రతిబింబించడంలో

# జర్నలిస్టు “సాయి” స్టయిలే వేరు..

### : షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ కేపీ.. -టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో టీయూడబ్ల్యూజెఎఫ్ షాద్‌నగర్ ఎలక్ట్రానిక్ మీడియా జనరల్ సెక్రెటరీ సాయినాద్ రెడ్డి జన్మదిన వేడుకలు..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** వాస్తవలను ప్రతిబింబించడంలో “ఆర్”టివి సాయినాథ్ రెడ్డి స్టైలే వేరని టీయూడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎ.డి ఖాజాపాషా కేపీ అన్నారు.ఆదివారం రోజు కేపీ స్వగృహంలో టీయూడబ్ల్యూజెఎఫ్ షాద్‌నగర్ ఎలక్ట్రానిక్ మీడియా జనరల్ సెక్రెటరీ సాయి నాథ్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు,మీడియా ప్రతినిధులు పాల్గొని సాయి నాథ్ రెడ్డిని శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఖాజాపాషా కేపి మాట్లాడుతూ,సమాజంలోని సమస్యలను వెలికి తీసే బాధ్యత జర్నలిస్టులదే అని పేర్కొన్నారు.ప్రజల తరఫున నిలబడి నిజాలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత



కీలకమని అన్నారు.వృత్తిపరంగా నిబద్ధతతో, నిస్వార్థంగా సేవలందిస్తున్న జర్నలిస్టుల కృషి అభినందనీయమని కొనియాడారు. జర్నలిస్టుల విలువలు బలపరిచేలా నడుచుకోవాలని సూచించారు.జర్నలిజం అనేది కేవలం వృత్తి మాత్రమే కాకుండా ప్రజాసేవ అని తెలిపారు.ప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా అదే నిబద్ధతతో పనిచేస్తానని అన్నారు. తన జన్మదినాన్ని జర్నలిస్టుల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్ట్ నాయకులు రాకేష్,బైరమోని మహేష్,శ్రీనివాస్, శేఖర్,కృష్ణ,దిర్శనం శంకర్,వానరాశి జగన్, మల్లేష్ జర్నలిస్టులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటా ఆధ్వర్యంలో అంతర్జాతీయ సాహిత్య సదస్సు వేడుకలు






**ప్రజావినికిడి, (నాంపల్లి):** అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో (ఆటా) అంతర్జాతీయ సాహిత్య సదస్సు 2025 వేడుకలు నాంపల్లిలోని తెలుగు యూనివర్సిటీలో రవీందర్ రెడ్డి ఆటా హైదరాబాద్ కోఆర్డినేషన్,వేణు నక్షత్ర ఆట సాహిత్య విభాగం చైర్పర్సన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు తెలుగు కవి అధ్యాపకులు,కవి సంఘం వ్యవస్థాపకులు యాకూబ్,నందిని సిద్దారెడ్డితో పాటు రచయిత్రులు, రచయితలు వివిధ రంగాల కవులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆటా హైదరాబాద్ కోఆర్డినేషన్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, మరుగున పడుతున్నటువంటి సాహిత్యంపై ఆట వారు హైదరాబాద్ లో అంతర్జాతీయ సాహిత్య సదస్సు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ లో అంతర్జాతీయ సాహిత్య సదస్సు నిర్వహించడం అనేది చాలా గొప్పగా ఉందని కొనియాడారు. ముఖ్యంగా రానున్న తరాలకు సాహిత్యం పైన అవగాహన ఉండేలా మరి కొందరు రచయితలను పరిచయం చేస్తూ ఆటవారు చేస్తున్నటువంటి గొప్ప కార్యక్రమాన్ని చాలా చక్కగా ముందుకు తీసుకెళ్లడం ఎంతో అభినందనీయమన్నారు.ఆట డేస్ లో భాగంగా ఎడ్యుకేషన్ సాహిత్యంలో హెల్త్ క్యాంప్స్ వంటి రకరకాల కార్యక్రమాలు ఆడవారు మంచి షెడ్యూల్ తో ముందుకు వస్తున్నారు. వాటన్నిటిలో మేము భాగస్వామ్యమై పనిచేయడం అనేది మాకు చాలా ఆనందంగా ఉంది. ముఖ్యంగా రానున్న తరాలు మన సాహిత్యాన్ని భవిష్యత్తులో బతికించుకోవాలంటే అమెరికాలో ఉన్నప్పటికీ మన రచయితలు అందరూ కలిసి కట్టుగా రావాలన్నారు. తెలంగాణ నుండి నందిని సిద్ధారెడ్డి, ఆంధ్ర నుండి యాకూబ్,వినోద్ కుమార్ శుక్ల గురించి సాహిత్య రంగానికి చేసిన వాటిపై చక్కగా మాట్లాడడంపై హర్షం వ్యక్తం చేశారు. జ్ఞానపీఠ అవార్డు గ్రహీత వినోద్ కుమార్ శుక్ల రచనలపై ప్రముఖులందరూ పాల్గొని ఆయన సాహిత్యం గురించి వివరించడం అభినందనీయమన్నారు. అనంతరం వేణు నక్షత్ర ఆటా సాహిత్య విభాగం చైర్ పర్సన్ నందిని సిధారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. 26 జూన్ 2026న అమెరికాలో జరగనున్న ఆట సాహిత్య అవార్డు డేస్ ఉత్సవాలు జరగనున్నాయి. తెలుగు భాష సంస్కృతి తెలుగు సాహిత్యానికి చేస్తున్న సేవల గురించి మాట్లాడుకోవడం జరిగింది.వినోద్ కుమార్ శుక్ల సాహిత్యం పై లోతైన అవగాహన కలిగించేటి సభ ఆదివారం రోజు జరిగింది.తెలుగు ప్రజలకు అందించడమనేది ఉద్దేశమని చెప్పారు. అతి నిరాడంబర రచయితగా ఉండి అతి సామాన్య జీవితం గడుపుతూ ఒక అద్భుతమైన సాహిత్యం వెలువరించిన వినోద్ కుమార్ శుక్లాను మనం అర్థం చేసుకునే అవకాశం దొరికింది. ఆట వేడుకల్లో సాహితోత్సవం ఒక భాగం అయితే సేవాతత్వ కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఇంకో భాగం.రెండు తెలుగు రాష్ట్రాల్లో వీటిని త్వరలో నిర్వహించనున్నట్టు తెలిపారు.

# గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం..


## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

### ఎమ్మెల్యేను కలుసుకున్న చిన్న ఎల్కిచర్ల గ్రామ సర్పంచ్ మరాఠీ రాజు,డిప్యూటీ సర్పంచ్ మహేష్ యాదవ్..

### కాంగ్రెస్ సీనియర్ నేత కలిం భాయ్ ఆధ్వర్యంలో గ్రామం నుండి భారీ ఎత్తున కన్వాయ్ తో ర్యాలీ..







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చిన్న ఎల్కిచర్ల గ్రామం అభివృద్ధి పరంగా వెనకంజ వేసిందని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక చర్యలు తీసుకుంటామని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.ఆదివారం కొందూరు మండలం చిన్న ఎలికిచర్ల గ్రామం నూతనంగా ఎంపికైన సర్పంచ్ మరాఠి రాజు డిప్యూటీ సర్పంచ్ మహేష్ యాదవ్ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మాజీ కోఆప్షన్ సభ్యులు కలీం భాయ్ ఆధ్వర్యంలో యువనేత అక్రమ్ తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామం నుండి పెద్ద ఎత్తున షాద్ నగర్ ఎమ్మెల్యే గృహం వద్దకు ర్యాలీగా బయలుదేరి వచ్చారు. ఎమ్మెల్యే శంకర్ నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ తదితర గ్రామ పెద్దలను ప్రత్యేకంగా సన్మానించి మాట్లాడారు.గత ప్రభుత్వ హయాంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోక నిర్లక్ష్యం చేశారని అందుకే ప్రజా పాలన వచ్చాక గ్రామ స్వరాజ్యం కాపాడేందుకు ప్రభుత్వం అన్ని విధాల నిధులు విధులను కల్పిస్తుందని అన్నారు. ఎంతో కష్టపడి వేయాప్రాయాసులకు వచ్చి



గ్రామంలో ప్రజా మద్దతు కూడగట్టుకుని గెలిపించడం సంతోషకరమని మాజీ కోఆప్షన్ సభ్యులు కలీం భాయ్ తతర పార్టీ కార్యకర్తలు నాయకులు కలిసి గెలుపు కృషి చేసినందుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ కార్యకర్తలు ఐక్యతగా గ్రామాల్లో ముందుకు సాగాలని కలిసికట్టుగా అభివృద్ధి చేసుకోవాలని



గ్రామానికి తన వంతు కృషి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరాఠీ రాజు, ఉప సర్పంచ్ మహేశ్ యాదవ్,వార్డు సభ్యులు సువర్ణ, ఆంజనేయులు, యూనుస్ బాయ్, మరాటి భీమయ్య, సిద్దు,గోపి,రవి,నక్క లక్ష్మయ్య,మాజీ సర్పంచ్ కృష్ణ, పంచారాములు, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ అనిశ్చితి మధ్య భారతీయ ఈక్విటీలు కమాడిటీస్‌పై ఆశలు

**ప్రజావినికిడి, (హైదరాబాద్):**
కోటక్ సెక్యూరిటీస్ లిమిటెడ్ (కోటక్ నియో) 2026 మార్కెట్ అవుట్‌లుక్‌ను విడుదల చేస్తూ, ప్రపంచ అనిశ్చితి మధ్య భారతీయ ఈక్విటీలు, కమాడిటీస్‌పై ఆశావాదాన్ని వ్యక్తం చేసింది.నిఫ్టీ 2026 చివరి నాటికి కొత్త గరిష్టాలను నమోదు చేయగలదని సంస్థ అంచనా వేస్తోంది. "ప్రపంచ సంక్షోభాల నడుమ భారతదేశం వృద్ధికి ఒక దీపస్తంభం అని బలమైన ఆదాయ అంచనాలు,విధాన మద్దతుతో ఈక్విటీలపై మా దృక్పథం సానుకూలంగా ఉందనీ పేర్కొంది.అలాగే 2026లో కూడా బంగారం సురక్షిత ఆస్తిగా తన ప్రకాశాన్ని నిలబెట్టుకుంటుందనీ శ్రీపాల్ షా,ఎండీ సీఈఓ,కోటక్ సెక్యూరిటీస్ తెలిపారు.సెబీ సర్వే ప్రకారం,63 శాతం మంది మార్కెట్ ప్రోడక్ట్‌ల గురించి తెలుసుకున్నప్పటికీ, కేవలం 9.5 శాతం కుటుంబాలు మాత్రమే పెట్టుబడి పెడుతున్నాయని నివేదిక వెల్లడించింది. భారతీయ ఈక్విటీ మార్కెట్లో అపారమైన అన్వేషించని సామర్థ్యాన్ని సూచిస్తుందనీ, పెట్టుబడులను మరింత అందుబాటులోకి తీసుకురావడం, డిజిటల్ యువతను మార్కెట్‌తో అనుసంధానించడం బ్రోకరేజ్ సంస్థల కీలక బాధ్యత"అని శ్రీపాల్ షా పేర్కొన్నారు. ఈక్విటీ రికవరీ, బలమైన ప్రాథమిక మార్కెట్ కార్యకలాపాలు, బంగారంవెండిలో మెరుగైన ప్రదర్శన, చమురులోహాల్లో హెచ్చుతగ్గులు ఇవన్నీ 2026లో మదుపరులు పరిగణలోకి తీసుకోవాల్సిన ప్రధాన ధోరణులని కోటక్ సెక్యూరిటీస్ స్పష్టం చేసింది.

## రాజీవ్ గాంధీ పార్క్ ను సందర్శించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**ఆదివారం రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ రాజీవ్ గాంధీ పార్క్ ను రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి,బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, త్వరలోనే అన్ని విధాలుగా పార్కును అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది.

## మహంత్ శ్రీశ్రీశ్రీ కమలనాయన దాస్ జి మహారాజ్ కు ఘన స్వాగతం



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**లవకుశ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అయోధ్య వ్యవస్థాపకులు మహంత్ శ్రీశ్రీశ్రీ కమలనాయన దాస్ జి మహారాజ్ ఆదివారం నాడు ట్రస్ట్ జాతీయ వైస్ చైర్మన్ నంబూరి విజయ శ్రీ చౌదరి నివాసానికి విచ్చేసి అమృత వాక్యాలు అందించారు.ఈ సందర్భంగా నంబూరి విజయ శ్రీ చౌదరి మాట్లాడుతూ, మహంత్ శ్రీశ్రీశ్రీ కమలనాయన దాస్ జి మహారాజ్ తన నివాసానికి రావడం నా పూర్వజన్మ సుకృతమని అన్నారు. ఆయనకు ఎంతో ఘన స్వాగతం పలికామని తెలిపారు.నాయకులు భక్తులు, కాలనీవాసులు,పెద్ద ఎత్తున పాల్గొని మహంత్ శ్రీశ్రీశ్రీ కమలనాయన దాస్ జి మహారాజ్ ని దర్శించుకున్నారని తెలిపారు. అపాయింట్మెంట్ కూడా దొరకని మహారాజ్ ఈ ప్రాంతానికి రావడం చాలా ఆనందంగా ఉందని వారందరూ తెలిపారు.

## మానసిక వ్యాధిగ్రస్తులకు చేసే సేవే మాధవ సేవతో సమానం







**ప్రజావినికిడి,(నాగోల్):**
మానసిక రుగ్మతతో బాధపడే వారికి చేసే సేవ మాధవ సేవతో సమానమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి అన్నారు. సందర్భంగా మీన్స్ మెడికల్ ఎడ్యుకేషన్ నేచర్ సర్వీసెస్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద నిర్వహించిన మినీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, హోమియోపతి కళాశాల రామంతపూర్ ప్రిన్సిపల్ లింగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అనాథలకు ఎమ్మెల్యే, ప్రిన్సిపల్ హోం నిర్వాహకులు జ్ఞాన ప్రకాష్ తో కలిసి దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,చిన్న ఓల్డ్ ఏజ్ హోమ్ గా ప్రారంభమైన మీన్స్ ఇప్పుడు మానసిక రోగులకు సేవలందించే ఒక ట్రస్ట్ గా ఎదగడం ఆనందంగా ఉందన్నారు. సమాజంలో సొంత కుటుంబీకులు కూడా పట్టించుకోని వారిని మీన్స్ మెంటల్ హెల్త్ కేర్ పట్టించుకుని వారికి సేవలందించి నయం చేసి వారికి ఉజ్వల భవిష్యత్తు అందిస్తుందని కొనియాడారు.దీన్ని ఇంత అద్భుతంగా నడుపుతున్న డాక్టర్ జ్ఞాన ప్రకాష్ ని ఆయన మెచ్చుకున్నారు.వీరికి ఎలాంటి అవసరాలు ఉన్న తమ దృష్టికి తెస్తే తక్షణమే ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఏసు నామ పాటలతో కార్యక్రమం ఆద్యంతం ఆకట్టుకుంది

## మహిళల స్వయం ఉపాధి ద్వారానే ఆర్థిక స్వలంబన సాధ్యం

### :బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు



**ప్రజావినికిడి,(నాగోల్):**మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అన్నారు.గౌడ సరస్వతి సమాజంలో హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ %ః% చైర్మన్ కాలంశెట్టి లయ ఆధ్వర్యంలో నిర్వహించిన "స సాలారా ఎగ్జిబిషన్ డెస్టినేషన్" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని,మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశాన్ని ఆత్మనిర్భర్ భారత్ దిశగా ముందుకు నడిపిస్తున్నాయని పేర్కొన్నారు.మహిళా శక్తి వికాసమే దేశ పురోగతికి బలమైన పునాది అని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మహిళల్లో వ్యాపార దృక్పథాన్ని పెంపొందించి,స్వయం ఉపాధికి కొత్త అవకాశాలు కల్పిస్తున్నాయని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు మేకల శిల్ప రెడ్డి,పద్మా రెడ్డి, హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ బి.వర కుమార్,జనరల్ సెక్రెటరీ నీరజ,ట్రెజరర్ కాశీనాథ్,సాలారా నిర్వాహకులు రాజేశ్వరి,సుమతి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అపూర్వ ఆత్మీయ కలయిక

## మామిడిపల్లి 7th బ్యాచ్ స్నేహితుల కలయిక...

### ఆనందాలతో మిత్రబృతం.. -ఇలాంటి రోజులు మళ్లీ ఎప్పుడు..







**ప్రజావినికిడి,(నందిగామ):**
ఎన్నో సంవత్సరాల బాల్య మిత్రులు కలయిక..
మామిడిపల్లి గ్రామ పంచాయతీకి చెందిన
7th బ్యాచ్ స్నేహితులు కలవడం ఎంతో ఆనందదాయకంగా ఉందని స్నేహితులు ఉల్లాసాలతో కొద్దిసేపు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.
ఆనాటి రోజులే వేరని ఒకరికొకరు చాలా సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఎంతో సంతోషం గా ఉందని స్నేహితులకు పట్టలేని ఆనందం కలిగించింది.
7th బ్యాచ్ స్నేహితుల కలయిక నిజంగా ఎంతో ఆనందాన్ని కలిగించింది. ఎందుకంటే ఇది బాల్య స్నేహాన్ని,మధుర జ్ఞాపకాలను, స్నేహితులు అందరం ఎన్నో జ్ఞాపకాలను నెమరు వేసుకున్నాం.. కష్టసుఖాల్లో తోడుగా నిలిచే బంధాన్ని గుర్తు చేస్తుంది,ఇది మానసిక ఆనందాన్ని, ప్రశాంతతను ఇస్తుంది, ఎన్నో ఏళ్ల తర్వాత కూడా ఎలాంటి బంధం తగ్గకుండా కలవడం గొప్ప అదృష్టం గా స్నేహితులందరం భావిస్తున్నాం.మళ్లీ ఇలాంటి రోజు ఎప్పుడు వస్తుందని అనుకుంటూ ఒకరి ఒకరు ముచ్చటించుకున్నారు.

# రాజ్యాంగం ఓడింది..రౌడీయిజం గెలిచింది..!

## నిద్రావస్థలో రక్షణ వ్యవస్థ..పేదల ప్రాణాలకు విలువ లేదా.?

## జగద్గిరిగుట్టలో ముసుగు మూకల వీరంగం..చోద్యం చూస్తున్న అధికారులు..









**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
సమాజంలో సామాన్యుడికి రక్షణ కల్పించాల్సిన వ్యవస్థలన్నీ చేతులెత్తేశాయా ? చట్టం తన పని తాను చేసుకుపోతుందని చెప్పే మాటలన్నీ నీటిమూటలేనా ? రాజధాని నడిబొడ్డున వందల మంది ముసుగులు ధరించి దాడి చేస్తుంటే.. పోలీసులు ఏం చేస్తున్నట్టు ? ప్రజల ఓట్ల ద్వారా గద్దెనెక్కిన ప్రజాప్రతినిధులు ఎవరికి కొమ్ము కాస్తున్నారు ? జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో డిసెంబర్ 14న జరిగిన ఘటన సభ్యసమాజం తలదించుకునేలా చేసింది.బాధితులు పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కినా.. న్యాయం కోసం ఆక్రందనలు చేసినా..అరణ్య రోదనగానే మిగిలిపోతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**వందల మందితో దండయాత్ర..**
జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని శంషుగూడ,సర్వే నంబర్ 57,ఫోర్త్ ఎస్టేట్ కాలనీలో గత దశాబ్దాలుగా నివాసం ఉంటున్న బాధిత కుటుంబంపై ఆదివారం నాడు భూ కబ్జాదారులు పగబట్టిన పాముల్లా విరుచుకుపడ్డారు.బి. సుబ్బారావు,పి. వెంకటేశ్వరరావు,పి. కృష్ణప్రియ,మరియు వారి అనుచరులైన వెంకట్,వినోదు,జి.ప్రీతి ఆధ్వర్యంలో వందల సంఖ్యలో గుర్తు తెలియని వ్యక్తులు ముసుగులు ధరించి ఉదయం నుండీ సాయంతం వరకు ఈ దారుణ కాండకు తెగబడ్డారు.

**చంపి పాతిపెడతాం.. పోలీసులేం పీకలేరు.!**
బాధితులు తమ ఇళ్లను కూల్చవద్దని ప్రాధేయపడినా, అడ్డుకున్న వారిపై ఈ ముఠా కర్కశంగా దాడి చేసి గాయపరిచింది. "మర్యాదగా ఇళ్లు ఖాళీ చేసి వెళ్ళిపోండి.. లేకపోతే ఇక్కడే చంపి పాతిపెడతాం.. మమ్మల్ని అడిగే నాథుడే లేడు.. పోలీసులు కూడా మమ్మల్ని ఏం చేయలేరు" అంటూ బాధితులను భయభ్రాంతులకు గురిచేయడం స్థానికంగా కలకలం రేపింది. ఖాకీలంటే వీరికి భయం లేదా? లేక పోలీసులే వీరి వెనుక ఉండి నడిపిస్తున్నారా? అన్న అనుమానాలు బలపడుతున్నాయి.

**రహదారులు దిగ్బంధం..అక్రమ ఫెన్సింగ్**
చట్టపరంగా ఎటువంటి హక్కులు లేకపోయినా,గతంలో కోర్టులు మొట్టికాయలు వేసినా,జిహెచ్ఎంసి అనుమతులు లేవని స్పష్టం చేసినా..ఈ ముఠా అవేవీ లెక్కచేయకుండా బ్లూ షీట్ల సహాయంతో అక్రమంగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. బాధితుల ఇళ్ల చుట్టూ బారికేడ్లు వేసి, నలువైపులా ఉన్న రోడ్లను మూసివేసి వారిని నిర్బంధించడం ఏ నాగరిక సమాజంలో ఉన్నాం అనిపిస్తోంది.

**పాత నేరస్తులే.. అయినా చర్యలు శూన్యం**
విశేషమేమిటంటే.. దాడులకు తెగబడ్డ వీరిపై ఇప్పటికే జగద్గిరిగుట్టతో పాటు హైదరాబాద్‌లోని పలు పోలీస్ స్టేషన్లలో కిడ్నాపులు,ల్యాండ్ కబ్జాలు,బెదిరింపుల కేసులు నమోదై ఉన్నాయి.గతంలో ఇదే స్టేషన్ పరిధిలో డీసీపీ ఆధ్వర్యంలో బైండోవరులు కూడా చేశారు.అయినా సరే, చట్టం పట్ల ఏమాత్రం గౌరవం లేకుండా మళ్లీ అదే స్థలంలో దాడులకు తెగబడ్డారంటే..వీరి వెనుక ఉన్న రాజకీయ హస్తం ఎవరిది?

**ప్రశ్నిస్తున్నాం.. సమాధానం చెప్పండి !**
పోలీసులకు: వందల మంది ముసుగులు వేసుకొని వచ్చి దాడి చేస్తుంటే మీ నిఘా వ్యవస్థ ఏం చేస్తోంది? బైండోవర్ అయిన వ్యక్తులు మళ్ళీ దాడులు చేస్తుంటే చూస్తూ ఎందుకు ఊరుకుంటున్నారు?. ప్రజాప్రతినిధులకు: ఓట్ల కోసం కాళ్ళావేళ్ళా పడే నాయకులు..తమ కళ్ళముందే పేదల ఇళ్లపై దాడులు జరుగుతుంటే నోరు మెదపరేం? దౌర్జన్యం చేస్తున్న వారికి మీరు సపోర్ట్ చేస్తున్నారా? అధికారులకు: కోర్టు తీర్పులకు, నిబంధనలకు విలువ లేదా ? ప్రజలు చనిపోతేనే గాని మీకు చీమ కుట్టినట్టు ఉండదా ?ఈ అక్రమ కట్టడాలను, బారికేడ్లను తొలగించి, దాడికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని బాధితులు వేడుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత వ్యవస్థలు స్పందిస్తాయా ? లేక పేదల ప్రాణాలు గాలిలో కలవాల్సిందేనా? వేచి చూడాలి.

# మామిడిపల్లి సర్పంచ్ హన్మంత్ రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..

**వీర్లపల్లి సర్పంచ్ విజయంతో బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మ స్థైర్యం పెరిగింది. ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**

**వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు,మామిడిపల్లి సర్పంచ్ హన్మంత్ రెడ్డి,కమ్మదానం సర్పంచ్ లతకిరణ్ గౌడ్ లకు గణసన్మానం**

**సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి -ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులకు కృతజ్ఞత తెలిపి సన్మానించిన సర్పంచ్ లు**







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
వీర్లపల్లి గ్రామంలో సర్పంచ్ గా చిందం పాండు గెలుపుతో షాద్ నగర్ నియోజకవర్గం లోని ప్రతి ఒక్క బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మస్థైర్యం పెరిగిందని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు,ఉప సర్పంచ్ నాగయ్య,మామిడిపల్లి సర్పంచ్ హనుమంత్ రెడ్డి,ఉపసర్పంచ్ మమిళ్ళపల్లి రాజు,కమ్మదానం సర్పంచ్ లతాకిరణ్ గౌడ్,వార్డు సభ్యులకు అదేవిధంగా వీర్లపల్లి మాజీ సర్పంచ్ సుధాకర్ గౌడ్,కమ్మదానం మాజీ సర్పంచ్ నర్సిములు బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను ఘనంగా సన్మానించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ,గెలిచిన సర్పంచ్ లు అందరు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి యొక్క సమస్యలను తీరుస్తూ ప్రజల అభిమానాని పొందాలని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దంపతులకు కృతజ్ఞత తెలిపి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మామిడిపల్లి బిఆర్ఎస్ నాయకులు ఉప సర్పంచ్ ఉడత సత్యనారాయణ, వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలతో సఖ్యతతో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ -ఎదిర సర్పంచ్,వార్డు సభ్యులకు మాజీ ఎమ్మెల్యే సన్మానం**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదరిగూడ మండలంలోని ఎదిర గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి దామోదర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.వారి గెలుపుకు కృషిచేసిన సీనియర్ నాయకుడు సత్య ప్రమోద్ గ్రామ బీఆర్ఎస్ శ్రేణులను అభినందించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ దీక్షిత్ రెడ్డి, సీనియర్ నాయకులు కార్తీక్ రెడ్డి, అష్రఫ్,బిజెపి వెంకటయ్య,తదితరులు ఆయా పార్టీలను వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హఫీజ్,సీనియర్ నాయకులు బంగారు రాములు,జిల్లేడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లెలో వాజ్ పేయి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి



మదనపల**డిసెంబర్ 14, ప్రజావినికిడి**
ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లా మదనపల్లెలో భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఆదివారం ఆవిష్కరించారు. బీజేపీ చేపట్టిన 'అటల్–మోదీ సుపరిపాలన యాత్ర'లో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.వాజ్‌పేయి శత జయంతి సంవత్సరంలో ఏపీ బీజేపీ నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని ధామి అన్నారు. వాజ్‌పేయి జాతీయవాదం, ప్రజాస్వామ్య విలువలు, మానవతావాదానికి ప్రతీకగా నిలిచిన గొప్ప రాజనీతిజ్ఞుడని కొనియాడారు. ఆయన హయాంలో పోఖ్రాన్ అణు పరీక్షలు, స్వర్ణ చతుర్భుజి రహదారి ప్రాజెక్ట్, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన, టెలికాం విప్లవం వంటి చరిత్రాత్మక విజయాలు దేశం సాధించిందని గుర్తుచేశారు. జాతీయ ప్రయోజనాలే ముఖ్యమైనప్పుడు రాజకీయ భేదాలను ఎలా అధిగమించవచ్చో సంకీర్ణ ప్రభుత్వాన్ని విజయవంతంగా నడిపి నిరూపించారని తెలిపారు.వాజ్‌పేయి ఆశయాలే ప్రధాని నరేంద్ర మోదీ సుపరిపాలనకు స్ఫూర్తి అని ధామి పేర్కొన్నారు. స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలతో దేశం స్వావలంబన దిశగా పయనిస్తోందన్నారు. ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ నిర్మూలన, అయోధ్యలో రామ మందిర నిర్మాణం వంటి నిర్ణయాలు 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' దార్శనికతను బలపరిచాయని వివరించారు.ఈ సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ధామి ప్రశంసించారు. పోలవరం ప్రాజెక్టుతో పాటు, రాబోయే పారిశ్రామిక, సెమీకండక్టర్ యూనిట్ల ఏర్పాటుపై అభినందనలు తెలిపారు. వాజ్‌పేయి స్ఫూర్తితోనే ఉత్తరాఖండ్ రాష్ట్రం ఏర్పడిందని, నేడు ప్రధాని మోదీ మార్గనిర్దేశంలో తమ రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని ఆయన అన్నారు.

# చేగుర్ గ్రామ ప్రజల తీర్పు మాపై మరింత బాధ్యత పెంచింది

**మీ నమ్మకాన్ని వమ్ము చేయము గ్రామానికి సుపరిపాలన అందిస్తాం**

**గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన మంకాల శ్రీశైలం,ఉప సర్పంచ్ ఆవుల శివశంకర్**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలంలోని చేగూరు గ్రామంలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా విద్యావంతుడికి అత్యధిక మెజారిటీతో పట్టం కట్టిన గ్రామ ప్రజలు సర్పంచ్ గా ఎన్నికైన (న్యాయవాది) మంకాల శ్రీశైలం,ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం మాట్లాడుతూ,గత అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న గ్రామం ప్రగతి పథంలో నడవడానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తూ గ్రామంలోని విద్యుత్ స్తంభాలు, మురుగునీటి వ్యవస్థ, సీసీ రోడ్ల పునరుద్ధరణ వంటి సమస్యల పట్ల తక్షణమే చర్యలు చేపడుతూ గ్రామ ప్రజల మన్ననాలు పొందడంలో సఫలమయ్యానని నేడు ఈ విజయం అందించిన గ్రామ ప్రజల నమ్మకం నాపై మరింత బాధ్యత పెంచిందని ఈ అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటారని వారిలో ఒకడిగా వారితోనే ఉంటూ గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్లడంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహాయ సహకారాలతో గ్రామానికి అధిక నిధులు తీసుకువచ్చి మన చేగూరు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంలో కంకణబద్ధుడనై పనిచేస్తానని తెలిపారు. ఉప సర్పంచ్ గా ఎన్నికైన ఆవుల శివశంకర్ మాట్లాడుతూ,
గత ప్రభుత్వం హయాంలో గ్రామం అభివృద్ధిలో వెనుకబడిందని నేడు మాపై నమ్మకం ఉంచి మమ్మల్ని గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్లడంలో గ్రామ ప్రజలను యువకులను భాగస్వాములుగా చేస్తూ గ్రామాన్ని అద్భుతంగా అభివృద్ధి పథంలో నడిపించే విధంగా బాధ్యతాయుతంగా ఉంటూ గ్రామ ప్రజలతో నిత్యం సమస్యలపై చర్చిస్తూ చేగూరు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చేదిద్దడంలో భాగస్వాములం అవుతామన్నారు. మీరిచ్చిన అవకాశం మాపై మరింత బాధ్యత పెంచిందన్నారు.

# మంత్రి వర్గ ప్రక్షాళన ఉన్నట్టా.. లేనట్టా ..!

**డిసెంబర్ 14, ప్రజావినికిడి**

మంత్రివర్గ ప్రక్షాళనపై చాలామంది ఆశలు పెట్టుకున్నారు. సుమారు 10 నుంచి 15 మంది వరకు మంత్రి పదవిని దక్కించుకోవాలని భావిస్తున్నారు. వీరిలో సీనియర్లనుంచి జూనియర్ల వరకు చాలామంది ప్రయత్నాలు అయితే ముమ్మరంగా చేస్తున్నారు. నిజానికి ఇటీవల కాలంలోనే మంత్రివర్గ ప్రక్షాళన జరుగుతుందని కూడా ఒక చర్చ నడిచింది. ఒకరిద్దరు మంత్రులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేయడంతో వారిని తప్పించి కొత్తవారికి అవకాశం ఇస్తారని మీడియా, రాజకీయ వర్గాలు కూడా భావించాయి. % కానీ, అనూహ్యంగా ఈ విషయం వాయిదా పడుతూ వచ్చింది. ఇక త్వరలోనే రెండు సంవత్సరాలు పూర్తి చేసుకోనున్న నేపథ్యంలో మంత్రివర్గ ప్రక్షాళన ఉంటుందా ఉండదా అనే విషయంపై మరోసారి టిడిపి వర్గాల్లో చర్చ నడుస్తోంది. విశాఖపట్నం నుంచి చిత్తూరు వరకు కూడా కొంతమంది కీలక నాయకులు మంత్రి వర్గంలో చోటు కోసం ఎదురుచూస్తున్నారు.



చంద్రబాబు మంత్రి వర్గంలో సీటు దక్కించుకోవాలనేది ప్రయత్నం. అదేవిధంగా మరికొందరు ఎమ్మెల్సీలు కూడా ఈ జాబితాలో ఉన్నారు. దీంతో మంత్రివర్గ ప్రక్షాళన కోసం వారంతా ఎదురుచూస్తున్నారు. మరోవైపు ఈ విషయంపై చంద్రబాబు ఇంతవరకు దృష్టి పెట్టలేదు. దాదాపు మంత్రివర్గ ప్రక్షాళన ఉండకపోవచ్చు అన్నది కూడా పార్టీలో నాయకులు భావిస్తున్నారు. గత 2014 -19 మధ్య కేవలం ఒక్కసారి మాత్రమే మంత్రివర్గంలో చిన్నపాటి మార్పులు చేశారు. ఒకరిద్దరు మంత్రులను తప్పించి వేరే వారికి అవకాశం ఇచ్చారు. మిగిలిన వారిని యధాతథంగా కొనసాగించారు. కానీ వైసీపీ హయాంలో మొత్తం మంత్రివర్గాన్ని ప్రక్షాళన చేశారు. పూర్తిగా మంత్రులందరినీ తొలగించి ఒకరిద్దరు మంత్రులను కొనసాగిస్తూ మిగిలిన వారందరినీ కొత్తవారిని తీసుకున్నారు. అదే పద్ధతి ఇప్పుడు కూడా కొనసాగుతుందనేది కూటమిలో జరుగుతున్న ఒక చర్చ. కానీ దీనికి అవకాశం లేదన్నది పార్టీ నాయకులు చెబుతున్నారు. మొత్తం మంత్రివర్గాన్ని ప్రక్షాళన చేస్తే మళ్లీ ఆయా శాఖలపై పట్టు సాధించడం, జరుగుతున్న అభివృద్ధిని కొనసాగించ లేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి అన్నది చంద్రబాబు ఆలోచన. అయితే ఇప్పటికే ఒక సీటు ఖాళీ ఉంది. దీంతోపాటు మరో రెండు మూడు సీట్లు తీసేసి కొత్తవారికి అవకాశం ఇచ్చే పరిస్థితి మాత్రమే ఉంటుందని అంటున్నారు. మరి ఏం జరుగుతుందని చూడాలి.

# కోవిడ్ వ్యాక్సిన్ వల్లే గుండెపోటు మరణాలా?..

## యువతలో ఆకస్మిక మరణాలపై అపోహలకు చెక్!

ఢిల్లీ **డిసెంబర్ 14, ప్రజావినికిడి**

దేశంలో యువతలో ఆకస్మిక మరణాలపై కొంతకాలంగా నెలకొన్న ఆందోళనలకు ఢిల్లీ ఎయిమ్స్ పరిశోధన తెరదించింది. కోవిడ్-19 వ్యాక్సిన్‌కు, యువతలో సంభవిస్తున్న ఆకస్మిక మరణాలకు ఎలాంటి శాస్త్రీయ సంబంధం లేదని స్పష్టం చేసింది. వ్యాక్సిన్లు సురక్షితమైనవేనని, వాటి సమర్థతను ఈ అధ్యయనం మరోసారి ధృవీకరించిందని పరిశోధకులు ఆదివారం తెలిపారు. భారత వైద్య పరిశోధన మండలి కి చెందిన 'ఇండియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్'లో ఈ అధ్యయన వివరాలు ప్రచురితమయ్యాయి. ఏడాది పాటు సాగిన ఈ పరిశోధనలో భాగంగా, 18 నుంచి 45 ఏళ్ల వయసు మధ్య ఆకస్మికంగా మరణించిన వారి కేసులను ఎయిమ్స్ వైద్యులు క్షుణ్ణంగా




విశ్లేషించారు. ఇందుకోసం పోస్టుమార్టం, ఇమేజింగ్, హిస్టోపాథలాజికల్ పరీక్షలతో పాటు మృతుల కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరించారు. ఈ విశ్లేషణలో కోవిడ్-19 వ్యాక్సిన్ తీసుకున్న వారికి, తీసుకోని వారికి మధ్య ఆకస్మిక మరణాల విషయంలో గణాంకపరంగా ఎటువంటి తేడా లేదని తేలింది. యువతలో సంభవించిన మరణాలకు ప్రధాన కారణంగా గుండె సంబంధిత వ్యాధులు ఉన్నట్లు గుర్తించారు. శ్వాసకోశ సమస్యలు, ఇతర అనారోగ్యాలు కూడా కొన్ని కేసులలో మరణానికి దారితీశాయని తేలింది. ఈ ఫలితాలు ప్రపంచవ్యాప్తంగా జరిగిన శాస్త్రీయ పరిశోధనల ఫలితాలతో సరిపోలుతున్నాయని ఎయిమ్స్ ప్రొఫెసర్ డాక్టర్ సుధీర్ అరవ తెలిపారు. "వ్యాక్సిన్ల వల్లే యువత చనిపోతున్నారంటూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న తప్పుడు ప్రచారాలు, నిరాధారమైన నివేదికలను ఈ అధ్యయనం ఖండిస్తోంది. ప్రజలు ఇలాంటి అపోహలను నమ్మకుండా, శాస్త్రీయ ఆధారాలను మాత్రమే విశ్వసించాలి" అని ఆయన సూచించారు. యువతలో ఆకస్మిక మరణాలకు గుర్తించని అనారోగ్య సమస్యలే కారణమని, క్రమం తప్పని ఆరోగ్య పరీక్షలు, జీవనశైలి మార్పుల ద్వారా ఇలాంటి ముప్పులను తగ్గించుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సలహా ఇస్తున్నారు.

# నేర్చుకోవడం ఆపితేనే వృద్ధాప్యం..

## విద్యార్థులకు సుధా మూర్తి స్ఫూర్తిదాయక సందేశం

విశాఖపట్నం **డిసెంబర్ 14, ప్రజావినికిడి**

ఇన్ఫోసిస్ ఫౌండేషన్ చైర్‌పర్సన్, రాజ్యసభ సభ్యురాలు సుధామూర్తి విద్యార్థులకు జీవితానికి సంబంధించిన అమూల్యమైన పాఠాలు చెప్పారు. నిరంతరం నేర్చుకోవడమే నిజమైన యవ్వనమని, నైతిక విలువలే ఉన్నత స్థానానికి చేరుస్తాయని ఆమె ఉద్బోధించారు. విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో శనివారం జరిగిన పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశం 'వేవ్స్ 2025'కు ముఖ్య అతిథిగా హాజరైన ఆమె, విద్యార్థులు, పూర్వ విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.



ఈ సందర్భంగా సుధామూర్తి మాట్లాడుతూ "నేర్చుకోవడం, ప్రశ్నించడం ఆపేసినప్పుడే మనిషికి వృద్ధాప్యం వస్తుంది. జీవితాంతం నేర్చుకోవడం ద్వారానే ఆనందం లభిస్తుంది. ప్రతి ఒక్కరూ తమ సొంత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి, ఎవరి మారథాన్‌లో వారే పరుగెత్తాలి" అని సూచించారు. విజయం, వైఫల్యం జీవితంలో సర్వసాధారణమని, ఓటముల నుంచే పాఠాలు నేర్చుకొని గెలుపునకు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు హితవు పలికారు. "నిరంతర విజయాలు అహంకారాన్ని పెంచుతాయి. వేసే ప్రతి అడుగు ఒక అనుభవ పాఠం కావాలి. ఈరోజు వేదికపై ఉన్నవారంతా ఓటముల నుంచి పాఠాలు నేర్చుకున్నవారే" అని ఆమె అన్నారు.

డబ్బు అవసరమే అయినా, అధిక ధనం కుటుంబాలను నాశనం చేస్తుందని సుధామూర్తి హెచ్చరించారు. అజ్ఞానాన్ని, అంధకారాన్ని తొలగించే శక్తి విద్యకు మాత్రమే ఉందని నొక్కిచెప్పారు. భారతీయ పురాణాల నుంచి గంగ, నచికేతుడు-యముడి సంవాదం వంటి కథలను ఉదహరిస్తూ.. సంపద, విజయం పెరిగేకొద్దీ దాతృత్వం, క్రమశిక్షణ, మానసిక బలం ఎంత ముఖ్యమో వివరించారు. చాట్‌జీపీటీ వంటి సాంకేతిక సాధనాలు వృత్తిపరమైన అనుభవాన్ని భర్తీ చేయలేవని స్పష్టం చేశారు. అవి కేవలం సహాయపడతాయే తప్ప, ఉద్యోగాన్ని నిలబెట్టలేవని అన్నారు. ప్రతి ఒక్కరూ మాతృ సంస్థను, మాతృ భాషను, మాతృభూమిని గౌరవించాలని గుర్తుచేశారు.




ఏయూ పూర్వ విద్యార్థుల సంఘం వ్యవస్థాపక చైర్మన్, జీఎంఆర్ గ్రూపు సంస్థల అధినేత గ్రంధి మల్లికార్జునరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ దూరదృష్టితో విశాఖపట్నం భారతదేశానికి 'నెక్స్ట్ టెక్ హబ్'గా మారబోతోందని ధీమా వ్యక్తం చేశారు. గూగుల్ డేటా సెంటర్, రిలయన్స్-మెటా ప్రాజెక్టులు, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వంటి పరిణామాలతో విశాఖ ఆర్థిక, సాంకేతిక కేంద్రంగా రూపుదిద్దుకోనుందని తెలిపారు. పూర్వ విద్యార్థులు కనీసం ఒక్క విద్యార్థికైనా మార్గనిర్దేశం చేయాలని ఆయన కోరారు. ఏయూ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్ మాట్లాడుతూ, శతాబ్ది పూర్తి చేసుకున్న విశ్వవిద్యాలయం, రాబోయే 100 ఏళ్లకు ప్రణాళికలు రచిస్తోందన్నారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని, వర్సిటీలో పలు కీలక పదవుల్లో మహిళలే ఉన్నారని పేర్కొన్నారు.

ఈ సమ్మేళనం సందర్భంగా వర్సిటీ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. దేశ, విదేశాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడిన ఎందరో పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్, రాజ్యసభ మాజీ సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌తో పాటు పలువురు ప్రముఖులు తమ హోదాలను పక్కనపెట్టి సాధారణ విద్యార్థుల్లా మారిపోయారు. క్యాంపస్‌లో కలియతిరుగుతూ, టీ స్టాల్ వద్ద కబుర్లు చెప్పుకుంటూ, పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ సందడి చేశారు.

ఈ కార్యక్రమంలో ఏయూ వీసీ ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సావనీర్‌ను ఆవిష్కరించారు. సుధామూర్తిని, వర్సిటీకి చేయూతనిచ్చిన పూర్వ విద్యార్థులను ఘనంగా సత్కరించారు.

# హర్యానాలో పొగమంచు బీభత్సం..

## ఒకదానికొకటి ఢీకొన్న 40 వాహనాలు



హర్యానా**డిసెంబర్ 14, ప్రజావినికిడి**

హర్యానాలో దట్టమైన పొగమంచు కారణంగా ఇవాళ పలుచోట్ల ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగాయి. రోడ్లపై కనీసం దారి కూడా కనిపించకపోవడంతో బస్సులు, ట్రక్కులతో సహా దాదాపు 40 వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదాల్లో పలువురు డ్రైవర్లు, ప్రయాణికులు గాయపడ్డారు. ముఖ్యంగా రోహ్తక్, హిసార్, రేవాడీ జిల్లాల్లో ఈ ఘటనలు చోటుచేసుకున్నాయి. రోహ్తక్‌లోని మెహమ్ ప్రాంతంలో ఒక హైవే కూడలి వద్ద సుమారు 35 నుంచి 40 వాహనాలు గొలుసుకట్టుగా ఢీకొన్నాయి. మొదట ఒక ట్రక్కు, కారు ఢీకొనగా, వెనుక వస్తున్న వాహనాలు ఒకదాని తర్వాత ఒకటి ఢీకొంటూ వెళ్లాయి. ఈ ఘటనలో అనేక వాహనాలు నుజ్జునుజ్జయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించారు. ఒక ట్రక్కు పూర్తిగా దెబ్బతినగా, అందులో చిక్కుకున్న వారిని స్థానికులు రక్షించే ప్రయత్నం చేశారు. ఇదే తరహాలో రేవాడీలోని జాతీయ రహదారి 352పై దారి కనిపించకపోవడంతో మూడు, నాలుగు బస్సులు ఒకదానికొకటి బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలోనూ పలువురు గాయపడ్డారు. గత కొద్ది రోజులుగా హర్యానాలో తీవ్రమైన చలిగాలులు వీస్తున్నాయి. చాలా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 4 నుంచి 6 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయాయి. ఈ నేపథ్యంలో దట్టమైన పొగమంచు ఏర్పడుతుందని, వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని భారత వాతావరణ శాఖ (%×వీణ%) ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. ఫాగ్ లైట్లు వాడాలని, వాహనాల మధ్య దూరం పాటించాలని సూచించింది.

# తిరుమలలో భారీగా భక్తుల రద్దీ..

## దర్శనానికి 18 గంటల సమయం

తిరుమల **డిసెంబర్ 14, ప్రజావినికిడి**



తిరుమల క్షేత్రం భక్తజనంతో కిటకిటలాడుతోంది. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆదివారం కావడంతో రద్దీ మరింత పెరిగింది. ప్రస్తుతం శ్రీవారి సర్వదర్శనానికి 18 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు పూర్తిగా నిండిపోయాయి. దీంతో భక్తుల క్యూ లైన్లు కాంప్లెక్స్ బయట వరకు విస్తరించాయి. కృష్ణతేజ గెస్ట్ హౌస్ వరకు భక్తులు బారులు తీరి స్వామి వారి దర్శనం కోసం గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. శ్రీవారి సేవకుల ద్వారా భక్తులకు అన్నప్రసాదం, పాలు, తాగునీరు అందిస్తున్నారు. ఇక శనివారం నాడు 80,113 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని టీటీడీ వెల్లడించింది. వీరిలో 31,683 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. ఒక్కరోజే శ్రీవారి హుండీకి రూ. 3.71 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు ప్రకటించారు.

# నెట్‌ఫ్లిక్స్ ప్రతిపాదనపై ఎంఎఐ ఆందోళన

న్యూఢిల్లీ**డిసెంబర్ 14, ప్రజావినికిడి** వార్నర్ బ్రదర్స్ డిస్కవరీని కొనుగోలు చేసేందుకు నెట్‌ఫ్లిక్స్ సంసిద్ధత వ్యక్తం చేయడంపై మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(ఎంఎఐ) శనివారం ఆందోళన వెలిబుచ్చింది. ఇది భారతదేశ థియేట్రికల్ మరియు విస్తృత చలనచిత్ర ఆర్థిక వ్యవస్థకు ప్రత్యక్ష పోటీతో పాటు ఆర్థిక ముప్పును తెచ్చిపెడుతుందని హెచ్చరించింది. భారతదేశ విస్తృత చలనచిత్ర ఆర్థిక వ్యవస్థకు ప్రత్యక్ష ఆర్థిక ముప్పుగా మారుతుందని ఎంఎఐ ఒక ప్రకటనలో తెలిపింది. వారసత్వ హాలీవుడ్ దిగ్గజం యొక్క స్టూడియో మరియు స్ట్రీమింగ్ వ్యాపారాన్ని 72 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేయడానికి వార్నర్ బ్రదర్స్ డిస్కవరీతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు నెట్‌ఫ్లిక్స్ శుక్రవారం వెల్లడించింది. ఎంఎఐ అధ్యక్షుడు కమల్ జ్ఞాన్‌చందానీ మాట్లాడుతూ, భారతీయ థియేట్రికల్ మార్కెట్ ఎంపిక, స్థాయి, సాంస్కృతిక వైవిధ్యంపై వృద్ధి చెందుతుందని అన్నారు.

# భార్యను హత్య చేసి బైక్‌పై పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చిన భర్త

## బాపట్ల జిల్లాలో క్రైమ్ సీన్...

బాపట్ల**డిసెంబర్ 14, ప్రజావినికిడి**



బాపట్ల జిల్లాలో అత్యంత దారుణమైన ఘటన చోటుచేసుకుంది. భార్యను గొంతు నులిమి హత్య చేసిన ఓ వ్యక్తి, ఆమె మృతదేహాన్ని బైక్‌పై తీసుకొచ్చి నేరుగా పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. ఈ అమానుష ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే.. బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం ఏల్చూరుకు చెందిన వెంకటేశ్వర్లు, పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం మాచవరానికి చెందిన మహాలక్ష్మి (28) కొన్నేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. అయితే, గత కొంతకాలంగా వీరి మధ్య విభేదాలు తలెత్తడంతో మహాలక్ష్మి భర్త నుంచి విడిపోయి పుట్టింట్లో ఉంటోంది. ఈ క్రమంలో ఆదివారం నాడు వెంకటేశ్వర్లు మాచవరం వెళ్లి మహాలక్ష్మిని కలిశాడు. ఆమెకు సంబంధించిన బంగారం తిరిగి ఇచ్చేస్తానని నమ్మించి గ్రామ శివారు ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ ఇద్దరి మధ్య మళ్లీ వాగ్వాదం జరగడంతో, తీవ్ర ఆగ్రహానికి గురైన వెంకటేశ్వర్లు ఆమె గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం మహాలక్ష్మి మృతదేహాన్ని తన బైక్‌పైనే ఉంచి, సంతమాగులూరు పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి లొంగిపోయాడు. ఈ ఘటనతో షాక్‌కు గురైన పోలీసులు వెంటనే మృతదేహాన్ని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మహాలక్ష్మి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం రొంపిచర్ల పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆడుతూ పాడుతూ!

## ధర్మశాల టీ20లో భారత్ ఘన విజయం



**రాణించిన అర్ష్‌దీప్, వరుణ్, కుల్‌దీప్ యాదవ్**

**మెరిసిన అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్**

**దక్షిణాఫ్రికా 117/10, భారత్ 120/3**



ధర్మశాలలో టీమ్ ఇండియా ధనాధన్ విజయం నమోదు చేసింది. బంతితో బౌలర్లు..బ్యాట్‌తో బ్యాటర్లు అంచనాలు అందుకోవటంతో ఆడుతూ పాడుతూ మూడో టీ20లో అదిరే విజయం సాధించింది. 118 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో ఓపెనర్ అభిషేక్ శర్మ (35, 18 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు), శుభ్‌మన్ గిల్ (28, 28 బంతుల్లో 5 ఫోర్లు), తిలక్ వర్మ (26 నాటౌట్, 34 బంతుల్లో 3 ఫోర్లు) రాణించటంతో భారత్ 7 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాపై గెలుపొందింది. అంతకుముందు, తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 117 పరుగులకు ఆలౌటైంది.
కెప్టెన్ ఎడెన్ మార్క్రామ్ (61, 46 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ సెంచరీతో ఒంటరి పోరాటం చేశాడు. డొనొవాన్ ఫెరీరా (20, 15 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), ఎన్రిచ్ నోకియా (12, 12 బంతుల్లో 1 సిక్స్) ఫర్వాలేదనిపించారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ (2/13), హర్షిత్ రానా (2/34), కుల్‌దీప్ యాదవ్ (2/12), వరుణ్ చక్రవర్తి (2/11) వికెట్ల వేటలో మ్యాజిక్ చూపించారు. ఐదు మ్యాచ్‌లో టీ20 సిరీస్‌లో 2-1తో భారత్ ముందంజ వేసింది. చివరి రెండు టీ20లు వరుసగా లక్నో, అహ్మదాబాద్‌లో జరుగుతాయి.

### అభిషేక్ అదరహో

స్వల్ప లక్ష్యాన్ని మెరుపు వేగంతో ఛేదించాలనే కసితో ఆడాడు ఓపెనర్ అభిషేక్ శర్మ (35). మూడు సిక్సర్లు, మూడు ఫోర్లతో దండెత్తిన అభిషేక్ శర్మ.. పవర్‌ప్లేలో సఫారీ బౌలర్లతో ఆడుకున్నాడు. మరో ఎండ్‌లో శుభ్‌మన్ గిల్ (28) సైతం రెచ్చిపోవటంతో పవర్‌ప్లేలో భారత్ పవర్‌ఫుల్‌గా కనిపించింది. అభిషేక్ ఆరు ఓవర్లలోపే అవుటైనా.. భారత్ తొలి 36 బంతుల్లో 68 పరుగులు పిండుకుంది. కార్బన్ బాచ్ ఓవర్లో మార్క్రామ్ మెరుపు క్యాచ్‌తో అభిషేక్ ధనాధన్‌కు బ్రేక్ పడగా.. శుభ్‌మన్ గిల్‌ను యాన్సెన్ అవుట్ చేశాడు.

కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (12, 11 బంతుల్లో 2 ఫోర్లు)), తెలుగు తేజం తిలక్ వర్మ (00), శివం దూబె (10 నాటౌట్, 4 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) ఆ తర్వాత లాంఛనం ముగించారు. అభిషేక్ శర్మ ధనాధన్ జోరు తర్వాత మన బ్యాటర్లలో ఎవరూ ఆ తరహా దూకుడు చూపించలేదు. శుభ్‌మన్ గిల్, తిలక్ వర్మ సహా సూర్యకుమార్ యాదవ్ సావధానంగానే ఆడారు. అయినా, మరో 25 బంతులు మిగిలి ఉండగానే భారత్ అదిరే విజయం నమోదు చేసింది. ఆఖర్లో శివం దూబె ఓ సిక్సర్, ఫోర్‌తో సూపర్ ముగింపు అందించాడు.

### బౌలర్లు భళా

ధర్మశాలలో కీలక టాస్ నెగ్గిన భారత్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. అర్ష్‌దీప్ సింగ్ తొలి ఓవర్లోనే భారత్‌కు బ్రేక్ ఇచ్చాడు. రీజా హెండ్రిక్స్ (0) అర్ష్‌దీప్ సింగ్ సంధించిన నాల్గో బంతికే ఎల్‌బీడబ్ల్యూగా నిష్క్రమించాడు. అర్ష్‌దీప్ సింగ్‌తో కలిసి కొత్త బంతిని పంచుకున్న హర్షిత్ రానా.. సైతం మెరవటంతో ఫామ్‌లో ఉన్న ఓపెనర్ క్వింటన్ డికాక్ (1), డెవాల్డ్ బ్రెవిస్ (2)లు పవర్‌ప్లేలోనే డగౌట్‌కు చేరుకున్నారు. 3.1 ఓవర్లలో 7 పరుగులకే దక్షిణాఫ్రికా మూడు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో ఆ జట్టును ఎడెన్ మార్క్రామ్ (61) ఆదుకున్నాడు. మరో ఎండ్ నుంచి సహకారం లేకపోయినా.. ఆఖరు వరకు సఫారీ ఇన్నింగ్స్‌ను లాక్కొచ్చాడు.
మిడిల్ ఆర్డర్‌లో ట్రిస్టన్ స్టబ్స్ (9), కార్బిన్ బాచ్ (4)లు ఆశించిన ప్రదర్శన చేయలేదు. డొనావాన్ ఫెరీరా (20) నుంచి చక్కటి సహకారం లభించటంతో ఎడెన్ మార్క్రామ్ విలువైన భాగస్వామ్యం నిర్మించాడు. ఆరు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 41 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించిన ఎడెన్ మార్క్రామ్.. సఫారీలకు గౌరవప్రద స్కోరు అందించేందుకు చెమటోడ్చాడు. పేస్ ఆల్‌రౌండర్ మార్కో యాన్సెన్ (2)ను వరుణ్ చక్రవర్తి సాగనంపటంతో సఫారీలు ఆఖర్లో పెద్దగా పుంజుకోలేదు. ఎన్రిచ్ నోకియా (12), బార్ట్‌మాన్ (1)లను కుల్‌దీప్ అవుట్ చేశాడు. లుంగి ఎంగిడి (2 నాటౌట్) అజేయంగా నిలిచాడు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ (2/13), హర్షిత్ రానా (2/34), వరుణ్ చక్రవర్తి (2/11), కుల్‌దీప్ యాదవ్ (2/12) రెండేసి వికెట్లు పడగొట్టగా.. హార్దిక్ పాండ్య (1/23), శివం దూబె (1/21)లు చెరో వికెట్ ఖాతాలో వేసుకున్నారు



# స్క్వాష్ వరల్డ్ కప్ మనదే

చెన్నై: స్క్వాష్ వరల్డ్‌లో భారత్ చరిత్ర సృష్టించింది. ఆదివారం జరిగిన ఫైనల్లో భారత్ 3-0తో హాంకాంగ్‌ను చిత్తు చేసింది. తద్వారా ప్రతిష్ఠాత్మక టైటిల్ అందుకున్న తొలి ఆసియా దేశంగా రికార్డు నెలకొల్పింది. 2023లో సాధించిన కాంస్యమే ఈ టోర్నీ చరిత్రలో మనోళ్ల అత్యుత్తమ ప్రదర్శన. ఈసారి టోర్నమెంట్‌లో రెండో సీడ్‌గా బరిలోకి దిగిన భారత్ ఒక్క మ్యాచ్ కూడా చేజార్చుకోకుండా విజేతగా నిలవడం విశేషం. గ్రూపు దశలో స్విట్జర్లాండ్, బ్రెజిల్‌లను ఓడించిన మనోళ్లు.. క్వార్టర్స్‌లో దక్షిణాఫ్రికాపై, సెమీస్‌లో రెండుసార్లు చాంపియన్ ఈజిప్టుపై విజయం సాధించారు.

# పాక్‌ను చిత్తుచేశారు..

**యువ భారత్ ఘన విజయం -దీపేష్, కనిష్క్ విజృంభణ**



దుబాయ్: భారత బౌలర్లు దీపేష్ దేవేంద్రన్ (3/16), కనిష్క్ చౌహాన్ (3/33) కట్టుదిట్టమైన బౌలింగ్‌తో.. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను యువ భారత్ మట్టికరిపించింది. అండర్-19 ఆసియాకప్ గ్రూప్-ఎలో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 90 పరుగుల తేడాతో పాక్‌ను చిత్తు చేసి, వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. భారత్, పాక్ ఆటగాళ్లు ఈ మ్యాచ్‌లో కూడా పరస్పరం కరచాలనం చేసుకోలేదు. వర్షం కారణంగా మ్యాచ్‌ను 49 ఓవర్లకు కుదించగా.. తొలుత భారత్ 46.1 ఓవర్లలో 240 పరుగులకు ఆలౌటైంది. ఆరోన్ జార్జ్ (85) అర్ధ శతకం నమోదు చేయగా.. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' కనిష్క్ (46) బ్యాట్‌తోనూ రాణించాడు. మహ్మద్ సయ్యమ్, అబ్దుల్ సుభాన్ చెరో మూడు వికెట్లు పడగొట్టాడు. అనంతరం ఛేదనలో పాక్ 41.2 ఓవర్లలో 150 పరుగులకే కుప్పకూలింది. హుజైఫా ఎహ్‌సాన్ (70) మినహా మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. కిషన్ సింగ్ రెండు వికెట్లు పడగొట్టాడు.**నిరాశపర్చిన వైభవ్:** టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆరంభంలోనే గట్టిదెబ్బ తగిలింది. ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ (5)ని సయ్యమ్ రిటర్న్ క్యాచ్‌తో వెనక్కిపంపాడు. అయితే, కెప్టెన్ ఆయుష్ మాత్రే (38), ఆరోన్ రెండో వికెట్‌కు 49 పరుగుల భాగస్వామ్యంతో ఆదుకొనే ప్రయత్నం చేశారు. ఆయుష్‌ను సయ్యమ్ అవుట్ చేయగా.. విహాన్ మల్హోత్రా (12), వేదాంత్ త్రివేది (7) స్వల్ప స్కోరుకే వెనుదిరిగారు. కానీ, అభిజ్ఞాన్ కుందూ (22)తో కలసి ఆరోన్ ఐదో వికెట్‌కు 60 పరుగులు జోడించాడు. కుందూ, ఆరోన్‌ను సుభాన్ అవుట్ చేసినా.. ఖిలన్ (6), హనిల్ (12) అండతో కనిష్క్ టీమ్‌కు పోరాడగలిగే స్కోరును అందించాడు.

# ముంబైలో మెస్సీ మ్యాజిక్...

## వాంఖెడేలో సచిన్‌తో చారిత్రక భేటీ



అతడు వచ్చాడు, చూశాడు, అందరి హృదయాలను గెలుచుకున్నాడు. కేవలం గంట వ్యవధిలో ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ ముంబైని తన మాయతో కట్టిపడేశాడు. తన 'గోట్ ఇండియా టూర్ 2025'లో భాగంగా ముంబైలోని చారిత్రక వాంఖడే స్టేడియానికి విచ్చేసిన మెస్సీ, ఇక్కడి అభిమానులకు మరచిపోలేని అనుభూతిని పంచాడు. ఈ సందర్భంగా క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్‌తో మెస్సీ సమావేశం కావడం ఈ పర్యటనకే హైలైట్‌గా నిలిచింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, పలువురు భారత ఫుట్‌బాల్ క్రీడాకారులు, సినీ తారలు, ప్రముఖులతో మెస్సీ ముచ్చటించాడు.
సాయంత్రం 5:30 గంటలకు స్టేడియంలోకి అడుగుపెట్టిన మెస్సీ, సరిగ్గా గంట తర్వాత తిరిగి వెళ్లేసరికి అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. కోల్‌కతాలో కేవలం పదిహేను నిమిషాల పాటు కనిపించి తీవ్ర నిరాశకు గురిచేసిన అనుభవానికి ఇది పూర్తిగా భిన్నం. కోల్‌కతాలో అభిమానుల ఆగ్రహం, అల్లర్ల కారణంగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. కోల్‌కతా, హైదరాబాద్‌ల తర్వాత ముంబైలో పర్యటించిన మెస్సీ, ఇక్కడే అభిమానులతో ఎక్కువ సమయం గడిపాడు.
ఈ కార్యక్రమంలో భాగంగా మెస్సీ, సచిన్ టెండూల్కర్‌తో తన అనువాదకురాలి సహాయంతో ప్రత్యేకంగా మాట్లాడాడు. ఈ సందర్భంగా సచిన్ తన సంతకంతో కూడిన భారత జట్టు జెర్సీని మెస్సీకి బహూకరించాడు. తన జెర్సీ నంబర్ 10ని చూపిస్తూ, ఇద్దరి జెర్సీ నంబర్ ఒకటే కావడంపై ఆనందం వ్యక్తం చేశాడు. సాకర్ లో మెస్సీ జెర్సీ నెంబరు కూడా 10 కావడం విశేషం.





# పారా క్రీడల్లో సత్తాచాటిన కిరణ్, దీపిక

హైదరాబాద్: ఆసియా యూత్ పారా క్రీడల్లో తెలుగు క్రీడాకారులు శ్రీ నికేష్ కిరణ్, విజయ దీపిక సత్తా చాటారు. దుబాయ్‌లో ఆదివారం ముగిసిన ఈ పోటీల్లో స్విమ్మర్ కిరణ్ మూడు పతకాలు సాధించాడు. స్విమ్మింగ్ ఎస్8 విభాగం 100 మీటర్ల ఫ్రీస్టయిల్‌లో, 100 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్‌లో, 50 మీటర్ల ఫ్రీస్టయిల్‌లో కాంస్య పతకాలు సాధించాడు. ఇక వీల్ చైర్ టేబుల్ టెన్నిస్‌లో హైదరాబాద్ అమ్మాయి విజయ దీపిక సింగిల్స్‌లో కాంస్యం, మిక్స్‌డ్ డబుల్స్‌లో స్వర్ణం కైవసం చేసుకుంది.




# పవన్ పాటకు వ్యూస్ వెల్లువ...

## ఇప్పుడు ఇదే ట్రెండింగ్!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం నుంచి విడుదలైన 'దేఖ్ లేంగే సాలా' పాట యూట్యూబ్‌లో సంచలనం సృష్టిస్తోంది. శనివారం సాయంత్రం విడుదలైన ఈ పాట, కేవలం 15 గంటల్లోనే 25 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి రికార్డుల దిశగా దూసుకెళుతోంది. ప్రస్తుతం యూట్యూబ్‌లో ట్రెండింగ్‌లో కొనసాగుతున్న ఈ పాటను సంగీత ప్రియులు రిపీట్ మోడ్‌లో వింటున్నారు.నిన్న విడుదలైన కొద్ది సమయంలోనే 13 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించడం పవన్ కల్యాణ్ క్రేజ్‌కు నిదర్శనమని అభిమానులు భావిస్తున్నారు. ఈ వేగంతో 24 గంటల్లో సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో, టాలీవుడ్‌లో తొలి 24 గంటల్లో అత్యధిక వ్యూస్ సాధించిన పాటల జాబితాపై చర్చ మొదలైంది.ప్రస్తుతం ఈ జాబితాలో రామ్ చరణ్ సినిమాలోని 'చికిరి చికిరి' పాట 29.19 మిలియన్ వ్యూస్‌తో అగ్రస్థానంలో ఉంది. 'పుష్ప 2' చిత్రంలోని 'కిసిక్' పాట 27.19 మిలియన్ వ్యూస్‌తో రెండో స్థానంలో నిలిచింది. ఈ రికార్డును అధిగమించాలంటే 'దేఖ్ లేంగే సాలా' పాట మిగిలిన సమయంలో మరో 10 మిలియన్ల వ్యూస్ సాధించాల్సి ఉంటుంది. మరి పవన్ పాట ఈ ఫీట్‌ను అందుకుని కొత్త చరిత్ర సృష్టిస్తుందా లేదా అనేది మరికొన్ని గంటల్లో తేలిపోనుంది.

# అనుకున్న సమయానికే ప్రభాస్ 'రాజా సాబ్'



రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న 'రాజా సాబ్' సినిమా విడుదల తేదీపై గత కొంతకాలంగా నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. ఈ చిత్రం వాయిదా పడుతుందంటూ వస్తున్న ఊహాగానాలకు చిత్ర నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఫుల్‌స్టాప్ పెట్టింది. ముందుగా ప్రకటించినట్లే జనవరి 9న సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నట్లు స్పష్టం చేసింది.ప్రభాస్, మారుతి కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. అయితే, ప్రభాస్ ఇతర పాన్-ఇండియా ప్రాజెక్టులైన 'సలార్', 'కల్కి' చిత్రాల వల్ల 'రాజా సాబ్' షూటింగ్, విడుదల పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. దీంతో సినిమా విడుదలపై అనిశ్చితి నెలకొంది. ఇటీవల జనవరి 9న విడుదల చేయనున్నట్లు ప్రకటించినా, సంక్రాంతికి పోటీ ఎక్కువగా ఉండటంతో మళ్లీ వాయిదా పడే అవకాశం ఉందని ప్రచారం జరిగింది.

ఈ నేపథ్యంలో, 'మోగ్లీ' సినిమా సక్సెస్ మీట్‌లో పాల్గొన్న పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రతినిధులు 'రాజా సాబ్' విడుదల తేదీపై అధికారికంగా స్పష్టత ఇచ్చారు. ఎలాంటి మార్పులూ లేకుండా అనుకున్న తేదీకే సినిమా వస్తుందని ధృవీకరించారు. ఈ ప్రకటనతో ప్రభాస్ అభిమానుల్లో నెలకొన్న ఆందోళన తొలగిపోయింది. విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజా ప్రకటనతో, 'రాజా సాబ్' సంక్రాంతికి ముందే సందడి చేయడం ఖాయమైంది.

# బచ్చన్ బ్యూటీకి లక్కీ ఛాన్స్..!



మిస్టర్ బచ్చన్ తో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన భాగ్య శ్రీ బోర్స్ సక్సెస్ లు ఉన్నా లేకపోయినా సరే అమ్మడికి అవకాశాలు మాత్రం వరుసగా వస్తున్నాయి. మిస్టర్ బచ్చన్ తర్వాత కింగ్ డం వచ్చి నిరాశపరచింది. ఐతే రీసెంట్ గా అమ్మడు రెండు వారాల గ్యాప్ లోనే రెండు సినిమాలతో వచ్చింది. అందులో ఒకటి కాంత కాగా రెండోది ఆంధ్ర కింగ్ తాలూకా. ఈ సినిమాల కమర్షియల్ లెక్కలు ఎలా ఉన్నా రెండిటిలో భాగ్య శ్రీ గ్లామర్ తో పాటు యాక్టింగ్ కూడా ఇంప్రెస్ చేసింది.తనలోని నటిని పరిచయం చేసిన భాగ్య శ్రీకి మరిన్ని ఛాన్స్ లు వస్తున్నాయి. ఆల్రెడీ అమ్మడు మరో రెండు సినిమాల్లో డిక్షన్ లో ఉందని తెలుస్తుంది. ఐతే లేటెస్ట్ గా స్వప్న సినిమా బ్యానర్ లో నూతన దర్శకుడు చేస్తున్న ఒక ఫిమేల్ సెంట్రిక్ సినిమాలో హీరోయిన్ గా భాగ్య శ్రీ ఎంపికైందని తెలుస్తుంది. భాగ్య శ్రీకి ఇది నిజంగానే లక్కీ ఛాన్స్ అని చెప్పొచ్చు. ఎందుకంటే వైజయంతి బ్యానర్, స్వప్న సినిమాస్ లో సినిమా అంటే టాప్ క్లాస్ లెవెల్ లో ఉంటాయి.అందులోనూ లేడీ ఓరియెంటెడ్ సినిమా అంటే ఆ లెక్క వేరే ఉంటుంది. కెరీర్ ఎర్లీ స్టేజ్ లోనే భాగ్య శ్రీకి ఈ ఛాన్స్ నిజంగానే లక్కీ అని చెప్పొచ్చు. రమేష్ అనే నూతన దర్శకుడు ఈ సినిమాను కంప్లీట్ గా డిఫరెంట్ స్టోరీతో తెరకెక్కించే ప్లాన్ లో ఉన్నాడట. ఆంధ్రా కింగ్ తాలూకాతో ఆడియన్స్ ని ఇంప్రెస్ చేసిన భాగ్య శ్రీ ఈ సినిమాతో మరోసారి తన టాలెంట్ చూపించాలని చూస్తుంది.భాగ్య శ్రీ బోర్స్ కూడా కెరీర్ లో తన సత్తా చాటే ఒక పాత్ర కోసం ఎదురుచూస్తుంది. ఐతే స్వప్న సినిమాస్ అలాంటి కథతోనే వచ్చారని తెలుస్తుంది. ఈ సినిమాకు టైటిల్ గా చుక్కలు తెమ్మన్నా తెంచుకు రానా అని ఫిక్స్ చేశారట. ఐతే ఈ సినిమాలో భాగ్య శ్రీకి పెయిర్ గా నటించే హీరో ఎవరన్నది ఇంకా క్లారిటీ రాలేదు.భాగ్య శ్రీ బోర్స్ కి రిజల్ట్ తో సంబంధం లేకుండా అవకాశాలు వస్తున్నాయి. ఐతే ఈ ఛాన్స్ లతో పాటు అమ్మడు కూడా సక్సెస్ ట్రాక్ ఎక్కితే మాత్రం ఇక తిరుగు ఉండదని చెప్పొచ్చు. తెలుగులో స్టార్ క్రేజ్ వస్తే మాత్రం అది కేవలం తెలుగు వరకే కాదు పాన్ ఇండియా లెవెల్ లో క్రేజ్ తెచ్చుకునే ఛాన్స్ ఉంది. అందుకే భాగ్య శ్రీ కూడా టాలీవుడ్ లో తన పాపులారిటీ పెంచుకునే ప్రయత్నాల్లో ఉంది. కాంత, ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలతో ఆమె యాక్టింగ్ పరంగా ఇంప్రెస్ చేయడంతో ఆమెకు కూడా బలమైన పాత్రలు ఇచ్చేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.


# తెలంగాణ రూటెడ్ ఫిల్మ్



లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందిస్తోన్న చిత్రం 'దండోరా'. ఈ మూవీలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు పాత్రధారులు. మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. డిసెంబర్ 25న మూవీ రిలీజ్ అవుతోంది. శనివారం ఈ సినిమా టైటిల్ సాంగ్ రిలీజ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నటుడు శివాజీ మాట్లాడుతూ తెలంగాణ రూటెడ్ ఫిల్మ్ ఇదని అన్నారు. నిర్మాత రవీంద్ర బెనర్జీ ముప్పనేని మాట్లాడుతూ పాటలో ఉన్న ఎమోషన్ ఏదైతే ఉందో.. అదే సినిమాలోనూ కనిపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు మురళీకాంత్, మైత్రీ శశిధర్, రవికృష్ణ, నందు, మణిక, మార్క్ కె రాబిన్, సృజన పాల్గొన్నారు.

# 'మసక మసక చీకటిలో'

## పాట కొత్త వెర్షన్ తీసుకువచ్చిన స్మిత



ప్రముఖ గాయని స్మిత తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలు. తన గాత్రంతో ఎన్నో విజయవంతమైన పాటలు పాడిన ఆమె, ప్రైవేట్ ఆల్బమ్స్‌తో కూడా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ముఖ్యంగా, కొన్నేళ్ల క్రితం పాత పాటకు కొత్త హంగులద్ది ఆమె విడుదల చేసిన 'మసక మసక చీకటిలో' ఆల్బమ్ ఎంత పెద్ద సంచలనం సృష్టించిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు అదే పాటకు ఆధునిక హంగులద్దుతూ మరో సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టారు.ప్రస్తుత యువతరాన్ని ఆకట్టుకునే లక్ష్యంతో 'మసక మసక' పాటకు ర్యాప్ జోడించి ఒక కొత్త వీడియోను రూపొందించారు. ఈ పాటలో ఆమెతో పాటు ప్రముఖ నటుడు, ర్యాపర్ నోయల్ కూడా పాల్గొన్నారు. పాత మెలోడీకి నోయల్ ర్యాప్‌ను జోడించి ఈ పాటను మరింత ట్రెండీగా మార్చారు. ఈ ప్రయోగం ద్వారా నాటి తరం అభిమానులతో పాటు నేటి తరం శ్రోతలను కూడా ఆకట్టుకోవాలని స్మిత భావిస్తున్నారు.తాజాగా విడుదల చేసిన ఈ వీడియోకు సోషల్ మీడియాలో మంచి స్పందన వస్తోంది. స్మిత, నోయల్ కలిసి చేసిన ఈ కొత్త 'మసక' సాంగ్ ప్రస్తుతం సంగీత ప్రియులను అలరిస్తోంది.

# శ్రీకాంత్ ఓదెల బర్త్‌డే..

## స్పెషల్ వీడియో పోస్ట్ చేసిన 'ది ప్యారడైజ్' యూనిట్

'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ హిట్‌తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తన పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన నేచురల్ స్టార్ నానితో తెరకెక్కిస్తున్న కొత్త చిత్రం 'ది ప్యారడైజ్' బృందం ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేసింది. చిత్ర నిర్మాణ సంస్థ ఎస్ఎల్‌వీ సినిమాస్ సోషల్ మీడియా వేదికగా శ్రీకాంత్ గురించి ఓ ఆసక్తికరమైన పోస్ట్ షేర్ చేసింది."స్వతహాగా ఇంట్రోవర్ట్, నిశిత స్వభావం కలవారు. కానీ సెట్స్‌లో మాత్రం ఎంతో ప్యాషనేట్, ఎక్స్‌ప్రెసివ్‌గా ఉంటారు. ఆయనే మన 'సైలెంట్ మాన్‌స్టర్' శ్రీకాంత్ ఓదెలా. మా టీమ్ తరఫున మీకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు!" అంటూ చిత్రయూనిట్ తమ పోస్టులో పేర్కొంది. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.'దసరా' సినిమాలో నానిని పూర్తి మాస్ అవతారంలో చూపించిన శ్రీకాంత్, 'ది ప్యారడైజ్'లో అంతకుమించి ఇంటెన్స్ లుక్‌లో ప్రెజెంట్ చేయనున్నారని తెలుస్తోంది. ఈ చిత్రాన్ని 2026 మార్చి 26న తెలుగు, హిందీ, తమిళం సహా మొత్తం ఎనిమిది భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613